



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 22, మే 2025 16 పేజీలు






## హనుమజ్జయంతికి.. ఆలయాలు ముస్తాబు

**ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నేడు హనుమజ్జయంతి వేడుకల నిర్వహణకు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో హనుమ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకుగాను ఆలయాలను ఆకర్ష ణీయంగా

నేడు హనుమజ్జయంతి

2 లో..



## భూభారతిలో సాదాబైనామాలకు.. గ్రీన్ సిగ్నల్

**సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు**

**భూ సమస్యలకు చెక్ పెడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్**

**ఫైల్స్‌కు దుమ్ము దులుపుతున్న తహశీల్దార్లు**

**తప్పుల రికార్డులు సృష్టిస్తే కొరఢా జులిపిస్తా**

**ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఎం.హనుమంతారావు**

భువనగిరి – ప్రభాతవార్త

భూ సమస్యలను చెక్ పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు సారథ్యంలో జిల్లా రెవిన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. గత ఐదేళ్ల క్రితం రైతుల నుంచి స్వీకరించిన సాదా బైనామాల దరఖాస్తులకు తహశీల్దార్ కార్యాలయాల్లో పరిష్కారంకు నోచుకోక మూటల్లోనే ములుగుతున్నాయి. 2020లో కొత్త రెవిన్యూ చట్టం అమల్లోకి రాకముందే స్వీకరించిన దరఖాస్తులను మాత్రమే పరిష్కరించాలంటూ న్యాయ స్థానాల తీర్పు రావడంతో గతంలో సాదా బైనామాల

2 లో..

## జర భద్రం

**లావాదేవీల..... మాయాజాలం....**

**మనీ బదిలీ యాప్ తో బురిడీ**

**ప్రముఖ కంపెనీ యాప్‌ల పేరిట మోసం చేస్తున్న యువకుడు**

**యువకుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన వైన్ షాప్ యాజమాన్యం**

**విచారణ చేపట్టిన పోలీసులు**



15వ పేజీలో..

## కృష్ణాజలాల కోసం.. న్యాయ పోరాటం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**70 శాతం నీటి వాట కోసం పోరాటం**

**గత పాలకుల తీరుతో తెలంగాణకు అన్యాయం**

**మూడు ఎత్తిపోతల పథకాలతో 71 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యం**

**త్వరితగతిన భూసేకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**సేకరించిన భూములకు వెంటనే నష్టపరిహారం**

**ముత్యాల బ్రాంచ్ కి ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకరణం**

హుజూర్నగర్ ( గరిడేపల్లి)/చింతలపాలెం, మే 21, ప్రభాతవార్త :

గత పాలకుల తీరుతో కృష్ణాజిల్లా పంపకంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియంలో నియోజకవర్గ పరిధిలోని మూడు ఎత్తిపోత పథకాల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఇరిగేషన్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరక్ష్య ధోరణితో కృష్ణ జలాల నీటి వాటాల విషయంలో అన్యాయం



2వ పేజీలో..

## ఏసీబీకి చిక్కిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

కోదాడ, మే 21, ప్రభాతవార్త:

ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు ఆరు నెలల క్రితం బదిలీ అయినప్పటికీ పూర్వ స్థానానికి సంబంధించి బిల్లులు చేసేందుకు కాంట్రాక్టర్ను డబ్బులు డిమాండ్ చేసిన ఒక ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చిలుకూరు మండల పరిధిలోని శీతల తండాలో ఏసీబీకి చిక్కిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. చిలుకూరు మండల పరిధిలోని సీత్లతండ గ్రామానికి చెందిన ఇస్లావత్ వినోద్



2వ పేజీలో..

## హనుమజ్జయంతి వేడుకలకు..ఆలయాలు ముస్తాబు

**(మొదటి పేజీ తరువాయి..)**

అలంకరించారు. ఆలయాలకు సున్నాలు, రంగులు వేసి విద్యుత్ దీపాల కాంతిలో అలంకరించారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఆలయాల కమిటీల సభ్యులు, నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. పంచామృతాలతో స్వామివారికి నిర్వహించే అభిషేకాలను భక్తులు కన్నుల విందుగా తిలకించేందుకు గాను ఆలయాల పరిసరాల్లో టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేశారు. పలు దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. దాతలు సహకరించడంతో అన్నదానాలను నిర్వహించడంతో పాటు వేడుకలను అత్యంత ఘనంగా జరిపేందుకు నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. హనుమజ్జయంతి జరుపుకోవడానికి ప్రత్యేకత ఉంది. హనుమజ్జయంతి ప్రతి సంవత్సరము వైశాఖమాసం శుద్ధ దశమి రోజు జరుపుకుంటారు. భక్తులు రోజంతా ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. హనుమాన్ చాలీసా పటిస్తారు. రామనామ జపం చేస్తారు. హనుమంతుడి జన్మ వృత్తాంతం శివ మహాపురాణం, రామాయణం గ్రంథాలలో అనేక కథలుగా వివరించారు. హిందూ పురాణ కథల ప్రకారము పుంజిక స్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించింది. కేసరి అనే వానర వీరుడు ఆమెను వివాహం చేసుకున్నాడు. వారు సంతానం కోసం భక్తితో శివుడిని ఆరాధించారు. ఈ నేపథ్యంలో వాయుదేవుడు శివుని తేజమును పండు రూపంలో అంజనకు ఇచ్చాడు. అంజనకు జన్మనిచ్చిన సుతుడే ఆంజనేయుడు. కేసరి నందనుడని, వాయుదేవుని అనుగ్రహంతో జన్మనిచ్చినందున వాయు సుతుడని అంటారు. సాంప్రదాయాన్ని అనుసరించి హనుమంతుని ఉపాసకులు కూడా ఈ పండుగ జరుపుకుంటారు. ఆంజనేయుడి జన్మ వృత్తాంతాన్ని కూడా తెలుసుకోవాలి. దేవలోకమందు దేవేంద్రుడు కొలువుతీరి ఉన్న సమయాన పుంజిక స్థల అను అప్సరసకాంత బృహస్పతి వద్దకు చేరి హాస్య ప్రసంగము చేసింది. ఆమె హావ భావ వికారాలకు బృహస్పతి ఎంతగానో ఆగ్రహించి నీవు భూలోకమందు వానర స్త్రీగా జన్మించెదవు గాక అని శాపం పెట్టాడు. అంత పుంజకిస్తల తన తప్పిదాన్ని మన్నించి శాప విమోచనము చేయమని పలు విధాలుగా ప్రార్థించింది. దానికి బృహస్పతి సంతోషించి నీవు భూలోకమందు హనుమంతుడికి జన్మనిచ్చిన తర్వాత తిరిగి దేవలోకానికి రావాలని అనుగ్రహించాడు. ఇది కంబ రామాయణ గాథలో గల వృత్తాంతం. శాప కారణంగా పుంజిక స్థల భూలోకమందు వానర కన్యగా జన్మించి కేసరి అను అందమైన వానరాన్ని ప్రేమించి వివాహమాడింది. ఈ నేపథ్యంలో ఆమె గర్భము దాల్చి శివాంశ సంభూతుడైన శ్రీ ఆంజనేయ స్వామికి తిరుమల లోని అంజనాద్రిపై జన్మనిచ్చింది. భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో హనుమజ్జయంతి వేడుకలు సమయము, సాంప్రదాయాన్ని బట్టి మారుతుంటాయి. హనుమంతుడు విష్ణు అవతారమైన రాముని గొప్ప భక్తుడిగా పరిగణించబడ్డాడు. అతని అచంచలమైన భక్తికి విస్తృతంగా ప్రసిద్ధిగాంచాడు. హనుమంతుడు కేసరి, అంజన దంపతులకు జన్మించిన వానరుడు. వెంకటాచల మహత్యం, స్కాంద పురాణంలో, వరాహ పురాణంలో, బ్రహ్మాండ పురాణంలో హనుమంతుడి పుట్టుకకు సంబంధించి ఉదాహరణలతో విషయాలను వివరించారు. ఏకనాథుడి భావార్థ రామాయణం ప్రకారము అంజ నుడు రుద్రుడుని పూజిస్తున్నప్పుడు అయోధ్య రాజు దశరథుడు కూడా సంతానం కోసం రుశ శృంగ మహర్షి మార్గదర్శకత్వంలో పుత్ర కామేష్టి యాగాన్ని నిర్వహిస్తున్నాడు. ఫలితంగా అతను తన ముగ్గురు భార్యలు పంచుకోవడానికి కొంత పాయసం అందుకున్నాడు. ఈ పాయసం రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రఘ్నుల జననాలకు దారితీసింది. దైవిక శాసనం ప్రకారం ఒక గాలిపటం(పక్షి) పాయసంలోని ఒక భాగాన్ని లాక్కొని అంజన పూజలో నిమగ్నమై ఉన్న అడవిపై ఎగురుతున్నప్పుడు దానిని పడేసింది. వాయు పడిపోతున్న పాయసాన్ని అంజన చాచిన చేతులకు అందించాడు. వారు దానిని తిన్నారు. ఫలితంగా హనుమంతుడు ఆమెకు జన్మించినట్లు ఏకనాథుడి భావార్థ రామాయణంలో పేర్కొన్నారు. చెడుపై విజయం సాధించి రక్షణ కల్పించే సామర్థం ఉన్న దేవుడిగా హనుమంతుడిని పూజిస్తారు. ఆకు పూజలు, పంచామృతాలతో అభిషేకాలు హనుమజ్జయంతి రోజు ఘనంగా నిర్వహిస్తారు. హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేస్తారు. దేవాలయాల్లో సింధూరాన్ని పూసుకుంటారు. హనుమంతుడిని మనసులో ఉంచుకొని ధ్యానం చేసేవారికి బజరంగ్ బలి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. జీవితంలోని కష్టాలు సమస్యలు తొలగిపోయి అద్భుతాలు జరుగుతాయని విశ్వసిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో హనుమజ్జయంతిని 41 రోజులు జరుపుకుంటారు. ఎంతోమంది భక్తులు హనుమంతుడి మాలవేసి హనుమాన్ జయంతి రోజు దీక్షను ముగింపు చేస్తారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం మంగళవారం హనుమంతుడికి అంకితం చేశారు. హనుమాన్ జయంతి రోజు అనుమాన విగ్రహాలతో భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. మంగళవారం తో పాటు శనివారం కూడా హనుమంతుడిని ఆరాధిస్తారు. హనుమజ్జయంతి రోజు సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి స్నానాలను ఆచరిస్తారు. హనుమంతుడు తో పాటు సీతారామచంద్ర స్వామిని కూడా పూజిస్తారు. ఎర్రచందనం అక్షింతలు పూలు, ధూప దీపాలు బట్టలు, పండ్లు హనుమంతుడికి సమర్పిస్తారు. హనుమాన్ చాలీసా తో పాటు సుందరకాండ చదువుతారు. ఉపవాస దీక్షలను ఆచరించి నేలపైన నిద్రిస్తారు. 11 సార్లు హనుమాన్ చాలీసా చేయడంతో భగవంతుడి ప్రత్యేక అనుగ్రహము లభిస్తుంది. పేదలకు అన్నదానం చేయాలి. ఈ విధంగా చేయడంతో శని దోషం నుంచి విముక్తి పొందవచ్చని భావిస్తుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత నాలుగైదు రోజులుగా హనుమత్ జయంతి వేడుకలు కొనసాగుతున్నాయి. రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులు ఆలయాలను సందర్శించుకుని భగవంతుని కృపకు పాత్రులు అవుతున్నారు. నేటితో హనుమత్ జయంతి వేడుకలు ముగియనున్నాయి.

## కృష్ణా జలాల కోసం న్యాయ పోరాటం

**(మొదటి పేజీ తరువాయి..)**


జరిగిందని తెలిపారు. కృష్ణా జలాల పంపకంలో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దక్షిణ తెలంగాణ ఎడారిలాగా మారిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలకి ఎనిమిది వందల పదకొండు టిఎంసిల కృష్ణా జలాలను కేటాయించగా 512 టిఎంసి (66!!) ఆంధ్ర రాష్ట్రానికి, 299 టిఎంసి (34!!) తెలంగాణ రాష్ట్రానికి కేటాయించే విధంగా జరిగిన లిఖితపూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన అనంతరం తీవ్రంగా వ్యతిరేకించామని, దీనిపై ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా తాను, నిపుణులు న్యాయ కోవిదుల సలహాలు తీసుకొని న్యాయపోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాజిల్లా పంపకాన్ని 70 శాతం వాటాగా తీసుకొచ్చేందుకు కేసు రి ఓపెన్ చేయించి ట్రిబ్యునల్ ద్వారా తానే స్వయంగా పాల్గొని న్యాయపోరాటం చేస్తున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38 వేల కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు పనులు మొదలు పెట్టగా దాన్ని గత బి ఆర్ ఎస్ పాలకులు రద్దుచేసి మేడిగడ్డ, కాళేశ్వరం పేరుతో 10 ఏళ్లు కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. ఆ నిధులతో కృష్ణా నదిపై భీమా, నెట్టెంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, డిండి, ఎస్ ఎల్ బి సి టన్నెల్ దాంతోపాటు గోదావరిపై దేవాదుల, సీతారామ ప్రాజెక్టులు పూర్తి పూర్తిచేసే అవకాశం ఉండేది అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి కి కృష్ణా జలాలలో నీటిని కేటాయించకపోయినప్పటికీ గత ప్రభుత్వం మోనంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం నీటి కేటాయింపు కోసం తీవ్రంగా పోరాడుతున్నామని తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 2012లో పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందజేశామని, 2018 నుంచి మరమ్మతులు చేయకుండా ఆ పథకాన్ని పక్కకు పెట్టడంతో రైతాంగం ఇబ్బందులు పడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మళ్లీ 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. నక్కగూడెం ఎత్తిపోతల పథకం పూర్తి అయితే చింత్రియాల, కిష్టాపురం, తమ్మారం గ్రామాల పరిధిలోని 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని వచ్చే ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా భూమి కింద వేసిన పైపులకి కూడా రైతులకి నష్టపరిహారం అందించామని తెలిపారు. ఇక ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ పథకం నిర్మాణ కోసం 1450 కోట్లు మంజూరు చేశామని, ఈ స్కీం ద్వారా మూడు మండలాల్లోని 53 వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఈ పథకం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం పూర్తి అయితే మఠంపల్లి మండలంలోని 20,500 ఎకరాలు, మేళ్లచెరువు మండలంలోని 15,800 ఎకరాలు, చింతలపాలెం మండలంలోని 16, 700 ఎకరాలు సాగులోకి వస్తాయని వివరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ పథకాన్ని వచ్చే ఏడాది ఆగస్టు నాటికి పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ని ఆయన ఆదేశించారు. ఈ పథకం పూర్తి అయితే నాగార్జునసాగర్ లో నీరు లేకపోయినా కృష్ణా నది నుంచి నీటిని ముత్యాల కాలువలోకి ఎత్తిపోసి రైతులకి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. 394 కోట్లతో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తయితే మేళ్లచెరువు, కోదాడ, హుజూర్నగర్, చింతలపాలెం, చిలుకూరు, మండలాల పరిధిలోని 12 గ్రామాలకు చెందిన 14,100 ఎకరాలు సాగులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కూడా వచ్చే ఏడాది మే నెల నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సంబంధిత కాంట్రాక్టర్ ని ఆదేశించారు మొత్తం ఈ మూడు పథకాల ద్వారా కోదాడు హుజూర్నగర్ నియోజకవర్గంలోని 71,000 ఎకరాలు సాగులోకి రావటమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ జరిగితే భూమి అందించిన రైతులకి న్యాయబద్ధంగా వెంటనే నష్టపరిహారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి భూసేకరణ చేసేందుకు అధికార యంత్రాంగానికి రైతులు సహకరించాలని కోరారు. భూసేకరణ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ప్రజలకి పథకాల ఉపయోగాన్ని వివరించాలని ఆయన సూచించారు. ఎత్తిపోతల పథకాల పరిధిలో ఇంకా పెండింగ్లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలని ఆయన ఆదేశించారు. వీటితోపాటు ప్రస్తుతం పని చేస్తున్న ఇతర ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు ఏదైనా అవసరం ఉంటే సంబంధిత విషయాన్ని అధికారులకి రైతులు తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివధర్మ తేజ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డి ఇ లు చారి, హరి కిషోర్, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి తో పాటు పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో సాదా బైనామాలకు గ్రీన్ సిగ్నల్

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తులను పరిష్కరించడంలో అడుగులు పడలేదు. వాస్తవంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించే దిశగా గత ప్రభుత్వం అడుగులు వేసి 2020 అక్టోబర్1 నుంచి 31వ తేదీ వరకు, 2020 నవంబర్ 1 నుంచి 10 వరకు రైతుల నుంచి సాదా బైనామాల దరఖాస్తులను స్వీకరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట జిల్లాలో 45219, నల్లగొండ జిల్లాలో 82134 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 15994 దరఖాస్తులు వచ్చాయి. గత ఐదేళ్ల నుంచి సాదా బైనామాల దరఖాస్తులు పరిష్కారంకు నోచుకోకుండా తహశీల్దార్ కార్యాలయంలోనే సదరు మూటలు బూజు పట్టాయి. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టానికి రూపకల్పన చేసి అనేక మార్పులతో శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లోనే భూ సమస్యలకు చెక్ పెట్టాలన్న మహోన్నత లక్ష్యంతో అనేక (మ్యాడ్యూల్స్) వ్యసలుబాటులను తీసుకువచ్చింది. జూన్ 2 నుంచి ప్రతి మండలంలో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుండటంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం లభించనుంది. 2017లో భూ రికార్డుల ప్రక్షళనలో భాగంగా చేపట్టిన ఎల్ఆర్యుపిలో అనేక తప్పులు దొర్లాయి. భూములకు సంబంధం లేని రైతుల వివరాలు నమోదు అవ్వడంతో పాటు విస్తీర్ణంలో ఉండాల్సిన భూములు ఎక్కువగా నమోదు కావడంతో అనేక మంది రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్ మండలంగా ఆత్మకూర్(ఎం) మండలాన్ని ఎంపిక చేసి ఈ నెల 5వ తేదీ నుంచి 12 వరకు ఆ మండలం పరిధిలోని 17 రెవిన్యూ గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అందుకున్న ఆర్జీలను మరో వారం రోజుల పాటు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి భూ సమస్యలకు చెక్ పెడుతూ భాదిత రైతు కుటుంబాలకు సమస్యల పరిష్కార ప్రొసిడింగ్స్‌ను అందజేసే ఆలోచనలపై కసరత్తు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 15994 సాదా బైనామాలో దరఖాస్తులు రాగా అందులో 8741 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా 7253 దరఖాస్తులు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి. ఎక్కడైనా ఎటువంటి అవకతవకలు జరిగినా, తప్పుడు రికార్డులు సృష్టించినా శాఖా పరమైన చర్యలు తప్పవంటూ జిల్లా కలెక్టర్ వి.హనుమంతారావు హెచ్చరిస్తుండటంతో జిల్లా జాయింట్ కలెక్టర్ డి.వీరారెడ్డి సారథ్యంలో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ అధికారులు ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరచు వివాదాస్పదనంగా మారుతున్న భూ సమస్యలకు చెరమగీతం పాడాలన్న ప్రభుత్వ ఆలోచనతో జిల్లా కలెక్టర్ మరింత ముందుకు పోతూ జాయింట్ కలెక్టర్ నిత్యం క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తుండటంతో భూ భారతి చట్టం ఫలాలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లే అవకాశాలు కన్పిస్తున్నాయి.

### ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలిస్తాం : జిల్లా అదనపు కలెక్టర్ డి.వీరారెడ్డి



భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి.వీరారెడ్డి అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఆత్మకూర్(ఎం) మండలంలో వచ్చిన ఆర్జీలను పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి సారథ్యంలో ఆర్జీలను వడపోస్తున్నారన్నారు. జూన్ 2 నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూ భారతి చట్టాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.

# బీభత్సం సృష్టించిన అకాల వర్షం -పిడుగుపాటుకు మృత్యువాత పడ్డ మూగజీవాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లాలో బుధవారం కురిసిన అకాల వర్షం బీభత్సాన్ని సృష్టించింది. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని భారీ వర్షం కురిసింది. కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలోని వివిధ గ్రామాలలో భారీ వర్షం పడింది. రహదారులన్నీ కొద్దిసేపట్లో జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపులు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. జిల్లాలో రెండు చోట్ల పిడుగులు పడడంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ వెలుపల గొర్రెల కాపరులు గొర్రెలు, మేకలను మేత మేపే నిమిత్తం తీసుకెళ్లారు. అకస్మాత్తుగా వర్షము కురవడం ఉరుములు మెరుపులు రావడం ఈ నేపథ్యంలో పిడుగుపాటుకు 36 గొర్రెలు మేకలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలు మేకలు చెట్టు కింద ఉన్న నేపథ్యంలో పిడుగుపాటుకు ఈ సంఘటన చోటుచేసుకుంది. దీంతో గొర్రెల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ నష్టం వాటిల్లిందని బోరున



విలపించారు. తమకు జీవనాధారమైన మేకలు గొర్రెలు మృత్యువాత పడటం తో దుఃఖానికి గురయ్యారు. అదేవిధంగా సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం సమీపంలో పిడుగుపాటుకు పది మేకలు మృతి చెందాయి. మేత మేస్తున్న క్రమంలో వర్షం కురిసి పిడుగుపాటు సంభవించడంతో పది మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపర్లు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఐకెపి కేంద్రాల్లోకి వర్షపు నీరు చేరింది. ధాన్యపు రాశులు, బస్తాలపై టార్పాలిన్ న్ కవర్లు కప్పారు. రైతులు నష్టపోకుండా ఐకెపి కేంద్రాల నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ధాన్యం ఎగుమతి వేగవంతం చేయాలని అధికారులు కొద్దిరోజులుగా సూచిస్తున్నారు. అకాల వర్షాలకు రైతులు నష్టపోతారని ధాన్యం కొనుగోలు, ఎగుమతులు వేగవంతం చేయాలని జిల్లా అధికారులు ఐకెపి కేంద్రాల నిర్వహకులను ఎప్పటికప్పుడు ఆదేశిస్తున్నారు. బుధవారము కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యపు రాశులు ఐకెపి కేంద్రాల్లో తడి సాయి. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. సూర్యాపేట పట్టణంలో భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. వర్షం కురిసిన సమయంలో జనజీవనం స్తంభించిపోయింది. ఉక్కపోతతో ఎండ వేడిమి కి అల్లాడుతున్న జనం వర్షం రాకతో ఊరట చెందారు. ఉపశమనం పొందారు

## ప్రజల కోసం వైద్య శిబిరం

నార్కట్‌పల్లి ప్రబాతవార్త మే 21



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి , ఇల్లెందుల లింగస్వామి (కిట్టు) న వాకారంతో బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ప్రజల ఆరోగ్యం కోసం కామినేని హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు.గ్రామ ప్రజలు వివిధ వైద్య పరీక్షలు చేయించుకుని వారికి కావలసిన మెడిసిన్ తీసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వడ్డే భూపాల్ రెడ్డి గారికి ఇల్లెందుల లింగస్వామి (కిట్టు) గారికి కామినేని డాక్టర్లకు ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అపద్బందవ్ ఫౌండేషన్ టీమ్‌కు అవార్డు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 21



మాతృదేవోభవ పితృదేవోభవ ఆధ్వర్యంలో బుధవారం ఆరవ వార్షికోత్సవం సందర్భంగా 15 సార్లు పైగా రక్తదానం చేసిన వారికి అందిస్తున్న అటువంటి బ్లడ్ డోనర్ అవార్డ్స్ 2025లో భాగంగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యకులు పంజాల శశి కుమార్, రామోజు శ్రీకాంత్, చిలుక వెంకట్, పాలకురి నరేష్ మరియు మేడబోయిన కార్తీక్ లకు సిఐడి మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మ నారాయణ,డా॥మునీర్, నల్గొండ టాక్స్ మను అర్జున్ చేతుల మీదుగా అవార్డులు తీసుకున్నారు.ఈ సందర్భంగా పంజాల శశి కుమార్ మాట్లాడుతూ నిస్వార్థంగా రాత్రి పగలు అని తేడా లేకుండా పని చేస్తున్న రక్త దాతలను గుర్తించి అవార్డు లు ఇచ్చినందుకు మాతృ దేవోభవ పితృదేవోభవ ఫౌండేషన్ ఛైర్మన్ కురుమేటి నవీన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తమ పిలుపు మేరకు రక్త దానం చేస్తున్న ప్రతి ఒక్క దాతకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పల్లె పకృతివనం నర్సరీ పరిశీలన

చండూరు రూరల్,21మే,ప్రభాతవార్త:



చండూరు మండలంలోగల గుండ్రపల్లి గ్రామంలో పల్లె పకృతివనం నర్సరీని బుధవారం ఎంపివో మాధవరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్,ఏపివో శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కురుపాటి నరసింహ,సిబ్బంది బుషిపాక రాములు,ఎలవర్తి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

మోటకొండూర్ మే 21ప్రభాతవార్త



గ్తత 45 సంవత్సరాలుగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వాటర్ మేన్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన వడ్డెబోయిన యాదయ్య అలియాస్ నల్లాల యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి అనారోగ్యంతో మృతి చెందిన నల్లాల యాదయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న టువంటి కార్మికుల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల కోసం ఆలోచన చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ,పది లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగంలో ఉండిచనిపోతే కార్మికునికి 10 లక్షలు ఇవ్వాలని అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదయ్య కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, మండల అధ్యక్షులు పరమేష్, మోటకొండూరు కారోబార్ శ్రీశైలం,బోగారం వీరస్వామి ,వంగపల్లి దయాకర్, బాబు ,బిక్షపతి ,యాదమ్మ , ఎల్లమ్మ ,లలిత ,ఉపేంద్ర ,అరుణ, గంధమల్ల నరసింహ, జాంగిర్, యాదయ్య, ఆశోక్, చంద్రమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా నదిలో పడి వ్యక్తి మృతి

చింతలపాలెం (ప్రభాత వార్త) మే 21 :



కృష్ణా నదిలో పడి వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని చింత్రియాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బంగారు పార్వతీశం (42) మంగళవారం గేదెను వెతుకుతూ పాత కిష్టా పురం గ్రామం వైపు వెళ్ళడన్నారు. పాత కిష్టాపురం గ్రామం సమీపంలో ఉన్నటువంటి పులిచింతల బ్యాక్ వాటర్ లోకి గేదె దిగడంతో దానిని అల్లించుటకు పార్వతీశం కూడా దిగి గేదెను అల్లించే ప్రయత్నంలో నీటిలోకి దిగడంతో మంగళవారం సాయం కాలం గల్లంతయ్యాడు. స్థానికులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం ఉదయం 9 గంటల సమయంలో మృతదేహం లభ్యమయ్యిందని తెలిపారు.. మృతుని భార్య బంగారు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు..

## నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు మూగజీవాల మృతి

కోదాడ, మే 21, ప్రభాతవార్త:



బుధవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన అకాల వర్షంతో పిడుగులు పడి మూగజీవాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నల్లబండగూడెం, కాపుగల్లు గ్రామాలలో చోటుచేసుకుంది తహసిల్దార్ వాజిద్ తెలిపిన వివరాల ప్రకారం నల్లబండగూడెంలో పిడుగుపాటుకు బడుగుల లక్ష్మణ్ కు చెందిన 34 మేకలు, కాపుగల్లు గ్రామంలో పిడుగుపాటుకు కారం బాయి ఎల్లేష్ కు చెందిన నాలుగు మేకలు మృతి చెందినట్లు తెలిపారు మృతి చెందిన మూగజీవాల విలువ సుమారు 5.6 లక్షలు ఉంటుందన్నారు అదేవిధంగా మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో పిడుగు పడి శెట్టి గోవిందస్వామి ఇంట్లో ఫ్రిడ్జ్, టీవీ లాప్టాప్ కూలర్లు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు ఆయన తెలిపారు.

## పిడుగు పాటుకు మేకలు మృతి

సూర్యాపేట టౌన్, మే 21, ప్రభాతవార్త:



పిడుగుపాటుకు 10 మేకలు మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా 8వ, వార్డు సీతారాంపురం లో జరిగింది. బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఉరుముల మెరుపులతో బీభత్సంగా వర్షం కురిసింది.సీతారాంపురం కు చెందిన మేడుదుల మల్లయ్య మేకల కాపరి నల్లచెరువు తండా లో మేకలు మేపుతుండగా ఒక్కసారే వర్షంతో పాటు పిడుగు పడడంతో 10 మేకలు అక్కడిక్కడే మృతి చెందాయి. దీంతో 1,50,000 ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

## పిడుగుపాటుకు పాడి బర్రెలు మృతి

కట్టంగూర్, మే 21, ప్రభాతవార్త

పిడుగుపాటుకు రెండు పాడి బర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మిడి దామోదర్ రెడ్డి రోజు మాదిరి గానే తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న వేప చెట్టుకు బర్రెలను కట్టేశాడు. మధ్యాహ్నం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగుపడటంతో రెండు బర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం అదుకోవాలని బాధిత రైతు కోరాడు.

## బిజెపి నేతల ముందస్తు అరెస్ట్

కట్టంగూర్, మే 21, ప్రభాతవా ర్త



నల్లగొండలో వక్ఫ్ బోర్డు చట్టానికి వ్యతిరేకంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ నేపథ్యంలో పలువురు బిజెపి నాయకులను కట్టంగూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఐటిపాముల గ్రామానికి చెందిన గోలి ప్రభాకర్ ను మొదట అరెస్టు చేయగా ఆ తర్వాత బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ పిల్లి రామరాజు హైవే గుండా ప్రయాణిస్తున్న విషయం తెలుసుకొనిఎస్సై రవీందర్ ఆధ్వర్యంలో రామ రాజు తో పాటు అతని అనుచరులను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

## రైతులకు విత్తనాలు సిద్ధం..

.... ప్రభాతవార్త నకిరేకల్ మే 21

రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట ఎరువు జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధం వానాకాలం 2025 సీజన్, నకిరేకల్ మండలంకు సంబంధించి పచ్చిరొట్ట ఎరువు జీలుగా విత్తనాలు 100 క్వింటాళ్లు శితిదిళీ తాటికల్ లో 50!! సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఇన్ ఛార్జ్ తిదీతి మహమ్మద్ జానిమియా తెలిపారు,జీలుగ 30 కేజీల బ్యాగ్ ధర 50!! సబ్సిడీ పోను రూ.2137.50/,న్యీ ద్మ్యి: ళ్బి 4275/,50!! ఌ్యు: ళ్బి 2137.50/స్మ్యి ళ్మ్యి: 2137.50,సబ్సిడీపై జీలుగ విత్తనాలు కావలసిన రైతులు తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు మొబైల్ నెంబర్ తో సంబంధిత తినివీ లను సంప్రదించి, పర్మిట్లు పొంది, విత్తనాలను కొనుగోలు చేయవలసిందిగా రైతులను కోరినారు.

## అర్థవంత బోధనకై శిక్షణ.

*కోదాడ, మే 21, (ప్రభాతవార్త):*



విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేందుకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనను మరింత సులువుగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాల ని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం తో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ లో శిక్షణ ఉంటుందని తెలిపారు. వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి తదనుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు రామా నాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, ప్రవంతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

*కోదాడ, మే 21, (ప్రభాతవార్త):*



దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి బాధ్యుడు మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని, పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పార.సీతయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, సిహెచ్ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు గంధం. యాదగిరి, మదర్, పాలూరి సత్యనారాయణ, ఈదుల కృష్ణయ్య,కాంపాటి శ్రీను,బాగ్దాద్, భాజాన్, పంది తిరపయ్య, బసవయ్య, సైదా నాయక్, అలీ భాయ్,ముస్తఫా, సంజీవ్, వీరబాబు, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో ఉత్తమ్ హెలికాప్టర్ కు అంతరాయం

*కోదాడ మే 21, (ప్రభాతవార్త :*



హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో పర్యటనలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాదు నుండి హుజూర్ నగర్, కోదాడ పర్యటనకు హెలికాప్టర్ ద్వారా ప్రయాణిస్తున్న సమయంలో కోదాడ పట్టణానికి చేరుకునే సమయానికి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో అర్ధాంతరంగా కోదాడ పట్టణంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న చాపర్ ను అధికారులు ల్యాండ్ చేశారు. షెడ్యూల్లో భాగంగా కోదాడ నుండి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో ప్రయాణించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవికి రాజీనామా

*కోదాడ, మే 21, (ప్రభాతవార్త):*



టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టణానికి చెందిన కారింగుల అంజన్ గౌడ్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రియాశీలక రాజకీయాలలోకి ప్రవేశించనున్నందున యూనియన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవితో పాటు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడి, యూనియన్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామాను జిల్లా అధ్యక్షుడు వజ్జ వీరయ్య కు, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ లకు పంపినట్లు ఆయన తెలిపారు.

## భారీ వర్షంతో చల్లబడ్డ వాతావరణం

*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త):*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారము భారీ వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడ్డది. తీవ్ర ఎండలు ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి వర్షం రాక ఊరటనిచ్చింది. ఉదయం నుంచి వాతావరణము చల్లగా ఉంది. ఒక్కసారిగా మబ్బులు పట్టి మధ్యాహ్నం వర్షం ప్రారంభమైంది. సాయంత్రం వరకు వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దుక్కులు దున్నటానికి వర్షం ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు. ఈనెల 27న ఋతుపవనాలు కేరళ ను తాకనున్న నేపథ్యంలో తొందరగానే వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తుంది. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు కూడా తక్కువగానే నమోదయ్యాయి. బుధవారం భారీ వర్షం కురవడంతో వాతావరణ మరింత చల్లబడటంతో జనం ఉపశమనం పొందారు. రహదారులపై నీరు నిలబడేంత వర్షం కురిసింది.

## నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త):*

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేర కు ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంప్రూవ్మెంట్ రాసే విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా 8600 మంది హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 8 పరీక్ష కేంద్రాలు, కోదాడలో ఐదు పరీక్ష కేంద్రాలు, హుజూర్నగర్ లో రెండు, తుంగతుర్తి లో రెండు కేంద్రాలు, మఠంపల్లి, నేరేడుచర్ల, తిరుమలగిరి, నడిగూడెంలో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కూడా నియమించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహించనున్నారు. చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్ నియామకం పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తగిన సౌకర్యాలను కల్పించారు.

## యుటిఎఫ్ ప్రచార జాతాలు

*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త):*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గాను యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఈ నెల 25 నుంచి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 6 నుంచి ప్రభుత్వము బడిబాట నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించింది. వేసవి సెలవుల్లో కూడా ప్రతి శుక్రవారం గ్రామాల్లో బడిబాట నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈనెల 25 నుంచి 31 వరకు వారం రోజులపాటు అన్ని గ్రామాలలో ఆధ్వర్యంలో ప్రచార జాతాలు నిర్వహించాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల్లో మండల యూటీఎఫ్ బాధ్యులు ప్రచార జాతాలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. పాటలు, కళారూపాలతో ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత తదితర విషయాలను తెలియజేయనున్నారు. యుటిఎఫ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మాత్రమే ఉద్యమాలు చేపట్టడం కాదని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూడా యుటిఎఫ్ నాయకులు కృషి చేస్తున్నారు.


## ముగిసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం..



*కోదాడ, మే 21, (ప్రభాతవార్త):*

మున్సిపల్ పరిధిలోని కోమర బండలో ఈనెల7 నుండి నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉచిత వేసవి శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. విద్యార్థులు ఈ శిబిరంలో ఇంగ్లీష్, గ్రామర్, డాన్స్, మ్యూజిక్, ఇండోర్ గేమ్స్ వంటి అంశాలపై అవగాహన పెంచుకున్నారు. ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, అదేవిధంగా వివిధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రెడ్డి, పి.టి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## గురుకుల విద్యార్థులకు శిక్షణ

*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త):*

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో చదువుకొని ఉపాధి అవకాశాలు లేని విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు ఇమాంపేట గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ తెలిపారు. 19 నుంచి 25 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు అని అన్నారు. ఇన్ఫోసిస్ సౌజన్యంతో విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. ఈ శిక్షణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పేర్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభం

*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త,*



:స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించారు. పుణ్యావాచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఉదయాన్నే మామిడాకులను ఆలయ ప్రాంగణంలో కట్టి పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 24 గంటల పాటు ఏకాహం కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## హనుమజ్జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబు



*నడిగూడెం, మే 21, (ప్రభాతవార్త):*

నేడు హనుమజ్జయంతి వేడుకల నిర్వహణ గాను మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలు ముస్తాబయ్యాయి. ఆలయాలకు సున్నం వేసి రంగులతో తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతిలో ఆలయాలను ఆకర్షణీయంగా ఉంచారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం తదితర గ్రామాలలోని శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ కోదండరామ స్వామి దేవాలయాలు హనుమ జయంతి వేడుకలకు ముస్తాబయ్యాయి. దాతల సహకారంతో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలను చేయనున్నారు. ఆకు పూజలు కూడా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించేందుకు ఆలయాల కమిటీ సభ్యులు సిద్ధం చేశారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) మే 21 ప్రభాతవార్త:

రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దంతర బోయిన నవ్య భాస్కర్,



వినోద, నోముల వెంకట్ రెడ్డి, ముద్దసాని సిద్ధులు గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, ఎద్దు వెంకన్న, పంజాల నరసయ్య, గుండెగాని ఐలయ్య గౌడ్, కట్టకోల హనుమంతు గౌడ్, కోరే మల్లేశం, మోహన్ రెడ్డి, రంగ స్వామి, పైళ్ల దామోదర్ రెడ్డి, గుండెగాని కిరణ్ గౌడ్, బన్నీ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ

మోత్కూర్ మే 21 ప్రభాతవార్త

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ పై భారత రక్షణ త్రివిధ దళాలు ఉగ్రవాదులపై జరిపిన దాడిని ప్రశంసిస్తూ వారికి సంఘీభావంగా తిరంగా యాత్రను బిజెపి మోత్కూరు పట్టణ అధ్యక్షులు చాడా మంజుల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి చెరువు కట్ట వరకు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్లో ఉగ్రవాదుల స్థావరలను భారత సైనికులు 25 నిమిషములలో మట్టు పెట్టారని కొనియాడారు ఉగ్రదాడి ఫలితంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సింధు జలాలను ఆపేసి పాకిస్తాన్ ను తగిన గుణపాటాన్ని చెప్పారన్నారు. భవిష్యత్తులో ఉగ్రవాదాన్ని ఆపకపోతే ప్రపంచ పటంలో పాకిస్తాన్ చిత్రపటం లేకుండా ప్రధానమంత్రి చేయగలరని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న మండల



అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, నానుబోతులు సైదులు, పింగళి విజయభాస్కర్ రెడ్డి, మొగుళ్ళపల్లి సోమయ్య, చేకూరి మల్లేష్ సజ్జనం మనోహర్, కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, ఎడ్ల రాము, మరియు మహిళా మోర్చా కొత్తకొండ ఉపారాణి, మరాటి విజయలక్ష్మి ఠంగుటూరి ధనలక్ష్మి, వెంకన్న, ముత్తినేని తిరుమలేష్ అన్నపు సత్యనారాయణ, బీసు మధు, బిరుదు శీను, గంధ రంగయ్య, ఉపేందర్1 పురుగుల కృష్ణ, నల్ల మాసిరెడ్డి, కొండల్ రెడ్డి, నల్గొండ మత్స్యగిరి, ముక్కాముల మచ్చ గిరి, నార్సింగ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ

గుండాల, మే 21 ప్రభాతవార్త



గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పిసిసి అబ్జర్వర్ ధన్వంతరి,పులి అనిల్ సమక్షంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది .కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి మండల పార్టీ అధ్యక్ష పదవికి 22 అప్లికేషన్లు,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పదవికి 3 అప్లికేషన్ మొత్తం 25 అప్లికేషన్లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు సంగి వేణుగోపాల్ యాదవ్, బండారి వెంకటేష్, వెల్లంకి సోమిరెడ్డి, గూడెపు కుమార్, ఇమ్మడి దశరథ ,పొన్న గానినారాయణ,జోగు రమేష్,కెమిడి రవికుమార్,కోర్న నరేష్,అన్నేపర్తి యాదగిరి తాళ్లపల్లి లక్ష్మీ నారాయణ, పొడిశెట్టి వెంకన్న ,బూడిద ఉప్పలయ్య,కోదవర్తి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

ప్రభాతవార్త, వడిగూడెం,(సూర్యాపేట)

ఐటీ రంగా అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు అధ్యక్షులు చెవిటి వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ సూచనల మేరకు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,నాగుల వాసు, వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, గండూరి రమేష్, సిరివెళ్ల శబరి, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్, గడ్డం వెంకన్న, పంతంగి దశరథ, మద్దెబోయిన శ్రీనివాస్, శగాని రాంబాబు గౌడ్, అన్నమయ్య రాము, కోడి శివ, గాజుల రాంబాయమ్మ, కొత్తపల్లి వెంకన్న, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## మత స్వేచ్ఛ భారత రాజ్యాంగం ద్వారా భారత పౌరుడికి ఉండే ఒక ప్రాథమిక హక్కు


20 మే: ఆత్మకూర్ (యస్) ప్రభాతవార్త

సూర్యాపేట టౌన్, మే 21, ప్రభాతవా



మండల కేంద్రం లోని పాతర్లపహాడ్ గ్రామం లోని బేతెస్త ప్రార్ధన మందిరం (డబ్ల్యూ. యం. ఇ) చర్చ్ నందు ఆత్మకూర్ యస్ మండల అధ్యక్షులు రెవ. డా. గుంటూరు శాంతాయ్య, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ హక్కుల అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. , నిర్వహించుకోవచ్చు ప్రభుత్వ జోక్యం లేకపోవటం మతం లేదా మతపరమైన నమ్మకాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేయకూడదు ప్రజా క్రమం,నైతికత మరియు ఆరోగ్యం ఈ హక్కులు ప్రజా క్రమం,నైతికత మరియు ఆరోగ్యానికి లోబడి ఉంటాయి వివక్ష లేకపోవుట మతం ఆధారంగా ఎవరూ వివక్షకు గురికాకూడదు మత స్వేచ్ఛ హక్కు యొక్క పరిమితులు కొన్ని సందర్భాల్లో మత స్వేచ్ఛ హక్కుకు పరిమితులు విధించబడవచ్చు!!ఉదాహరణకు, మతం పేరుతో ప్రజల హక్కులకు భంగం కలిగించకూడదు లేదా సామాజిక క్రమానికి విరుద్ధంగా వ్యవహరించకూడదు మత స్వేచ్ఛ హక్కు యొక్క ప్రాముఖ్యత సమాజంలో వైవిధ్యం మత స్వేచ్ఛ హక్కు ప్రజలందరూ తమకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను కల్పిస్తుందని,ఇది సమాజంలో వైవిధ్యం మరియు సహనం నెలకొల్పడానికి దోహదపడుతుంది ప్రజాస్వామ్య విలువలు మత స్వేచ్ఛ హక్కు ప్రజాస్వామ్యానికి ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే ఇది ప్రజలకు వారి నమ్మకాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కును కల్పిస్తుంది.ప్రాథమిక హక్కు మత స్వేచ్ఛ హక్కు భారత రాజ్యాంగం ద్వారా రక్షించబడిన ప్రాథమిక హక్కు, అంటే ఇది ఒక పౌరుడికి ఉండే ఒక ప్రాథమిక హక్కు.ఈ కార్యక్రమంలో రెవ. డా. గడ్డం దేవిడ్ రాజు,కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. వి. యేషయా,హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. మీసా దేవసహాయం, హుజూర్నగర్ నియోజకవర్గ చైర్మన్ రెవ.తలకప్పాల దయాకర్,రెవ.ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. పంది మార్క్, ఈ. రాజేష్, యం సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు

భువనగిరి వార్త



## కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) స్ఫూర్తితో ప్రజా పోరాటాలను చేస్తాం

సూర్యాపేట టౌన్, మే 21, ప్రభాతవార్త:

కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) సార్ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్ లో తన విగ్రహాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు అనంతరం సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ జున్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనమని అన్నారు ఆయన ఆలోచనలు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తుతూ ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు ఈ జిల్లాలో సిపిఐ ఎంఎల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాసలైన్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న,, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పిఒడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్ ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వీరబాబు కట్టా రమేష్ గొడ్డలి లింగన్న తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తుంది

అడ్డగూడూరు, మే 21 ప్రభాత వార్త:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువెళ్తోందని మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజీ, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికెల చిరంజీవి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్యనారాయణ, నాయకులుచిప్పలపల్లి బాలు, బోడ యాదగిరి, చెడే మహేందర్, చెడే అంబేద్కర్, దప్పు వెంకన్న, బాలెంల మహేందర్, మేకల పవన్, మందుల సోమన్న, పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, జోగు మధు, బండి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని, వయోజన ఓటు హక్కు, రక్షణ రంగాన్ని అభివృద్ధి పథం లొ నడిపించిన ఘనత రాజీవ్ గాంధీ దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ కారుపోతుల వెంకన్న మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్,,తాండా సత్తయ్య, వల్లపు సమ్మయ్య, గుండు శ్రీను అన్నెపు నర్సింహ, గుండ రాములు, ఖలీల్,శేఖరా చారి, గడ్డం సోమనర్సయ్య, స్వామి రాయుడు,మున్నీరు,మెంట నాగేష్, అయాజ్,పురుగుల యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,21మే,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పని చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే మారుమూల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని తీదేడు,నెల్వలపల్లి,ఉప్పరపల్లి,తిర్మలాపురం గ్రామాలలో 57లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించేలా చూస్తామన్నారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేదిలేదని, సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం నెల్వలపల్లి గ్రామంలోని ఇందిరమ్మఇళ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుకింద మంజూరైన ఇండ్ల లబ్దిదారులతో ముచ్చటించి,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత పాలకులు కట్టిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పరిశీలించి,పెండింగ్‌లోఉన్న డబుల్‌బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,పేదింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. గూడులేనివారి గోస తీర్చడానికి ఇందిరమ్మగృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.అనంతరం మండలంలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,జిల్లాప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి భవాని పవన్‌కుమార్,మాజీ జెడ్పీటిసి హరినాయక్,పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, అంగిరేకుల గోవర్ధన్, నర్సిరెడ్డి, జితేందర్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి గునమోని కొండల్‌యాదవ్, కాసరపు శ్రీను,ఎల్లంకి రాధాకృష్ణ, సలీం,సదానందం,గార్లపాటి వెంకటయ్య,గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మల్లేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునుగుంట్ల శేఖర్, దాసరి రాజు,మెండె వెంకటయ్య,ఎంపిడివో సుజాత,డిఈ జీవన్‌సింగ్,డిప్యూటి తహసీల్దార్ అర్షద్,విద్యుత్ ఏఈ మురళి,మిషన్‌భగీరథ ఏఈ శేఖర్,నాయకులు,కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను పెట్టుబడిదారులకు పంచుతున్న మోడీ: పల్లా దేవేందర్‌రెడ్డి



**కొండమల్లేపల్లి,21మే,ప్రభాతవార్త:** రైతులు,కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ పెట్టుబడిదారులకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మోడీ పంచిపెడుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.కొండమల్లేపల్లి మండలం చింతకుంట్లలో జరిగిన సిపిఐ గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని, బిజెపి ప్రభుత్వం అసమానతలను పెంపొందిస్తుందని విమర్శించారు.పేదలు మరింత పేదలుగా,ధనవంతులు మరింత ధనవంతులుగా చేసే కుట్రలో భాగంగానే రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు.నిరుద్యోగ సమస్య గరిష్టస్థాయికి చేరిందని,శ్రామికుల వేతనాలు పడిపోయాయని,బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగనిరీతిలో పెరిగాయన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను,సహజ వనరులను కార్పోరేట్‌లపరం చేస్తుందని అన్నారు.రైతులు పండించిన పంటకు ఎంఎస్పీ చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందన్నారు.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతుధర చట్టబద్దత,అన్ని బ్యాంకింగ్ సంస్థలనుండి ఒకేసారి రుణమాఫీ,విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల,3రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల29న చెన్నంనేనిపెల్లిలో మండల మహాసభ జరుపుతున్నామని,పార్టీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కల్లు చరణ్‌రెడ్డి,పన్నాలశ్రీనివాస్,శాఖ కార్యదర్శి టేకులపల్లి వెంకటయ్య,ఐతరాజు ఽ ా ష య ్య , మధు,ఇద్దయ్య,మీనమ్మ,బుచ్చయ్య,మల్లేష్,రాములు,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో నైపుణ్యం సాధించాలి: బాలునాయక్



**కొండమల్లేపల్లి,21మే,ప్రభాతవార్త:** క్రీడలలో నైపుణ్యం సాధించాలపి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని మంత్ర్యతండాలో జిల్లాస్థాయి ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని అన్నారు.సరదాగా ఆయన కాసేపు బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ సర్పంచులు రమావత్ రవినాయక్,మాడ్గుల యాదగిరి, లాలునాయక్,మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజు నాయక్,ఆర్గనైజర్స్ రమావత్ రమేష్, సతీష్,దేవేందర్,శంకర్, రాంబాబు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్స్‌కు ఈ-పాస్ యంత్రాలు



**చండూరు రూరల్,21మే,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బంగారిగడ్డ రైతువేదికనందు బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌వారి సౌజన్యంతో చండూరు,మర్రిగూడ మండలాల ఎరువుల దుకాణదారుల డీలర్లకు ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్,చండూరు వ్యవసాయ అధికారి చంద్రిక,మర్రిగూడ ఏఓ సాహస్,కొరమండల్ కంపెనీ సతీష్,ఫర్టిలైజర్‌షాప్ డీలర్స్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్ఐ

**గట్టుప్పల్,21మే,ప్రభాతవార్త:**



మండలంలో నకిలీవిత్తనాల విక్రయంపై పోలీస్‌శాఖ కఠినంగా స్పందించనున్నట్లు ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి అన్నారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు పెరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక అనుమతులు ఉన్న డీలర్లనుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.నకిలీ విత్తనాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకుగానీ,వ్యవసాయశాఖ అధికారులకుగానీ తెలియజేయాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రైతుల శ్రమదోపిడీ చేయడాన్ని సహించబోమని,అవసరమైతే ప్రత్యేక దాడులు నిర్వహించి నకిలీ విత్తనాల విక్రయదారులపై కేసులు నమోదు చేసి శిక్షిస్తామని ఎస్ఐ తెలిపారు.




## ముందస్తు అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

**మర్రిగూడ,21మే,ప్రభాతవార్త:**



ముందస్తు అక్రమ అరెస్టులు సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్ అన్నారు.ఎంఐఎం నాయకులు హసద్ ఉద్దీన్ ఓవైసీ వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలను సంఘటితం చేయడానికి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా,వారిని అడ్డుకుంటారనే ఉద్దేశంతో బిజెపి నాయకులను మర్రిగూడ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.అరెస్టు అయినవారిలో రాజేందర్ నాయక్,పొనుగోటి మహేష్ ఉన్నారు.

## వెల్మకన్నె గ్రామ భూ వివాదంపె....

**గట్టుప్పల్,21మే,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామపరిధిలో 1999వ సంవత్సరంలో గ్రామాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం భూసేకరణ చేపట్టి మొత్తం 6ఎకరాల భూమిని కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.కాగా తాజాగా సంబంధిత శాఖలచే నిర్వహించిన సర్వేలో ఆ భూమిలో 5 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లు తేలింది.మిగిలిన ఒక ఎకరం భూమి అన్యాక్రాంతమైందని అధికారులు నివేదించారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు సిపిఐ వెల్మకన్నె గ్రామశాఖతో కలిసి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో చర్చించి,అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చూసేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,బిజెపి మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



**కొండమల్లేపల్లి,21మే,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్,బిల్లు పుస్తకాలను పరిశీలించారు.ఎవరైనా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు.రైతులకు ఎరువుల అమ్మినవెంటనే ఈ-పాస్ తప్పనిసరిగా పూర్తిచేయాలని తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,ఎవరైనా డీలర్లు నాసిరకం విత్తనాలు అందిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.డీలర్లు విత్తనాలను ఎమ్మార్పి(901)కు మించి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని అన్నారు.డీలర్లు ఈ పాస్‌ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు.ఎరువుల మందులు వ్యవసాయ అధికారులు సిఫారస్ చేసినవే కొనుగోలు చేయాలని సూచించారు.వారివెంట మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి జానకిరాములు,ఏఈవోలు,డీలర్లు ఉన్నారు.

# రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు.

ప్రభాతవార్త కేతేపల్లి మే 21

వ్యవసాయశాఖ ద్వారా వానాకాలం 2025 సాగుకి రైతులు సమయాత్తమవుతున్న తరుణంలో, రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి మండల పరిధిలోని కొర్లపాడు గ్రామంలో రైతులకు సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ అధికారి పురుషోత్తం గారు తినివీ నాగరాజు రైతులకు కరపత్రాల ద్వారా క్రింది విషయాల గురించి తెలియచేసారు, రైతులు తప్పనిసరిగా అనుమతి ఉన్న డీలర్ షాపుల నుండి మాత్రమే ఖచ్చితంగా రసీదు తీసుకొని విత్తనాలు కొనాలి, పంట చివరివరకు రసీదు భద్రపరచుకోవాలి, అదేవిధంగా మనకు చాలా రకాల కంపెనీ పత్తి విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయి, ఒకే కంపెనీ విత్తనాలు మీరు ఎంపిక చేసుకోవడం అనేది సరైనది కాదు కాబట్టి, రైతు సోదరులు అన్ని అప్రూవల్ కంపెనీకి సంబంధించిన బిజీ సెకండ్ గ్రేడ్ విత్తనాలే డీలర్లు వద్ద అందుబాటులో ఉన్నాయి, కాబట్టి పత్తి విత్తనాలు కొనేటప్పుడు రసీదులు కచ్చితంగా తీసుకొని భద్రపరుచుకోవాలని తెలియ చెప్పటం జరిగింది, అలాగే కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న విత్తనాల షాపులు తనిఖీ చేయటం జరిగింది. డీలర్స్ తప్పకుండ అన్ని రిజిస్టర్స్



సక్రమంగా వ్రాస్తూ అందుబాటులో ఉంచాలని ఆదేశించటం జరిగింది. అలాగే విత్తన డీలర్స్ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విత్తనాలు ఎరువులు అమ్మరాదని హెచ్చరించటం జరిగింది, నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలని ఆదేశించటం జరిగింది.

# పాఠశాల స్థాయిలోనే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

బెల్లి జనార్ధన్ యాదవ్, సినీ నిర్మాత
ప్రభాతవార్త నకిరేకల్ మే 21

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే జీవిత లక్ష్యాన్ని పెద్దయ్యాక ఏమోతామో నిర్ణయించుకోవాలని, నిర్ణయించుకున్న లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని తద్వారా అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవచ్చు అని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సినీ నిర్మాతమాజీ సైనికాధికారి బెల్లి జనార్ధన్ యాదవ్ అన్నారు, ఈ రోజు ఉదయం చందంపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి




శిబిరాన్ని సందర్శించి విద్యార్థులతో మమేకమై చదువుకోవడం ద్వారానే తాను ఎదిగానని పిల్లలకు వివరించారు, వేసవి శిబిరం నిర్వహణకు మరియు పాఠశాల అభివృద్ధికి తన వంతుగా పదివేల రూపాయలు విరాళం అందించారు, తదుపరి పిల్లలతో సరదా ఆటలు ఆడించారు, ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ మోటివేషనల్ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మేక నాగయ్య ఎంఈఓ మాట్లాడుతూ చందంపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొనేలా శిక్షణ ఇస్తున్నామన్నారు, మరో రిటైర్డ్ సైనికాధికారి హరికృష్ణ సంఘ, ఉపాధ్యాయులు

# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ: ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

చిట్యాల రూరల్, మే 21, ప్రభాతవార్త

:ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతిక విప్లవానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆద్యుడని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతిని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండ్రాంపల్లిలో ఆపార్టీ నాయకులు గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి నాంది పలికిన



మహనీయుడని, అనేక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన మేధావి, రాజకీయ వేత్త రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పాలెం కృష్ణయ్య, నాయకులు బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, సురిగి లింగస్వామి, గోపగోని నర్సింహ, దోర్నాల



రామచంద్రయ్య, బండ లింగస్వామి, బొడిగె బాలరాజు, అన్నెబోయిన రమేష్, బండ శేఖర్, మారగోని అంజయ్య, గోపగోని లింగస్వామి, గుమ్మి వెంగళ్ రెడ్డి, బియ్యపు వెంకటేశం, గుమ్మి నరేష్ రెడ్డి, వలిగొండ యాదగిరి, కొమ్ము రవి, బండ మత్స్యగిరి, వలిగొండ లింగస్వామి, పాలెం జంగయ్య, కొప్పు హరికృష్ణ, కొండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రం పరిశీలన

చిట్యాల, మే 21, ప్రభాతవార్త

చిట్యాలలో ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంను బుధవారం నల్గొండ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధ్యాయులంతా తాము బోధించే సబ్జెక్టులో కనీస సామార్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విద్య ప్రమాణాలు, అభ్యసన సామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు సైదా నాయక్, రిసోర్స్ పర్సన్స్ పర్సన్ కరుణాకర్, అశోక్ రెడ్డి , అంజయ్య. రెహనా కౌసర్, కిరణ్ కుమార్, విజయ్, కృష్ణ పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధి వర్ధంతి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 21

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో నార్కెట్ పల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని దివంగత మాజి ప్రధాని రాజీవ్ గాంధి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధి దేశాన్ని అన్ని రంగాలతో పాటు టెక్నాలజీ పరంగా ముందుకు సాగే విధంగా తొలి అడుగులు వేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ , సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, దూదిమెట్ల వెంకన్న స్రవంతి, వేముల నర్సింహ్మ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, రాధారపు రాములు, వడ్డెగోని నర్సింహ్మ, పుల్లెంల శ్రీను, అచ్చాలు, ఎస్‌కె. సమ్మద్, సామా కొండల్ రెడ్డి, చల్లా వాసుదేవ్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, లింగాల రాములు, ఎండి. అజీజ్, శంకర్, చిన్నా, బూర్గు జనార్ధన్, శ్రీపతి గణేష్, మట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.






## మూడవసారి ఏకగ్రీవంగా జర్నలిస్టు యాదగిరి ఎన్నిక

ప్రభాతవార్త నకిరేకల్ మే 21





టీ యూ డ బ్ల్యు జే హెచ్143 ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ కొమ్ము యాదగిరి ఎన్ టీవీ గిరి, ప్రధాన కార్యదర్శి శిరస్సు రమేష్ నమస్తే తెలంగాణఉపాధ్యక్షులుగా డేగటి శ్రీను, సోమ వెంకటరెడ్డి, ఒంటెపాక అంబేద్కర్, గౌరవ సలహాదారులుగా జిట్టా నరేష్ ,పొడిచేటి ప్రభాకర్ గంధమల్ల యల్లయ్య వడ్లకొండ రామ సాయిలు కార్యదర్శులుగా బొడిగే విజయ్ కుమార్, గుండ్లపల్లి వెంకన్న, మునిగ లింగమలు, కదిర వీరేందర్ సంయుక్త కార్యదర్శిగా రేపాల రంగనాథ్, కార్యవర్గ సభ్యులుగా సింగం వెంకన్న వంశీ, దేశపోయిన సాయికుమార్ రామగిరి వెంకటేశ్వర్లు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, కమిటీ ఎన్నిక అనంతరం 31 వ తారీకు హైదరాబాదులో జరగబోయే టీజేఎఫ్ రజతోత్సవ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టయ్య, గురుపాదం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రసన్నరాజ్ పరామర్శ

కట్టంగూర్, మే 21, ప్రభాతవార్త



మండలంలోని దుగినెల్లి గ్రామంలో వూటుకూరి మల్లయ్య చనిపోయిన విషయం తెలిసినవెంటనే బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ గ్రామానికి చేరుకొని మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వూట్కూరి ఏడుకొండలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు



చిట్యాల, మే 21, ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని చిట్యాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాందీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షుడు జడల చినమల్లయ్య, బెల్లి సత్తయ్య, వనమా వెంకటేశ్వర్లు, సాగర్ల గోవర్ధన్, దేశపాక రాజేష్. రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి, శిలివేరు శేఖర్, కోనేటి క్రిష్ణ, ఏర్పుల వరమేష్, కోనసం అశోక్, సొల్లేటి శ్రీకాంత్, మల్లెబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను శ్రద్ధగా పాటించాలి



మేళ్లచెరువు మే 21 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల ప్రియా సిమెంట్ ఉచిత ప్రాథమిక వైద్యశాలలో బుధవారం జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రాజకుమారి, డాక్టర్ నరేంద్ర చక్రవర్తి, డాక్టర్ సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ఆరోగ్య సూత్రాలను శ్రద్ధగా పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ప్రతిరోజు సబ్బుతో స్నానం చేయాలని, భోజనం, ఆహారములు తినే ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, దోమలు కుట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం ఉన్నప్పుడు ఉపవాసము లేదా తేలికైనవి, మెత్తని ఉడికించిన పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, విశ్రాంతిగా ఉండాలని, దగ్గు, జలుబు ఉన్నపుడు గోరువెచ్చని వేడి నీళ్లు త్రాగాలని, షుగర్ ఉన్నవారు పిండి పదార్థాలు తక్కువగా, ప్రోటీన్, పీచు పదార్థాలను ఎక్కువగా తీసు కోవాలని, నిండు భోజనములు చేయరాదని కొద్ది కొద్దిగా తీసుకోవాలని అన్నారు. బిపి ఉన్నవారు ఉప్పు, నూనె తగ్గించివాడాలని, పొగ, ఆల్కహాల్ వాడరాదని, ప్ర తిరోజు కిలోమీటర్ నడవాలని, విరేచనములు ఉన న్నపుడు విశ్రాంతితోపాటు ద్రవ పదార్థాలు ఎకు క్కవగా తీసుకోవాలని, గోరువెచ్చని నీరు త్రాగాలని, చర్మ వ్యాధులు ఉన్నవారు రెండు పూటలా స్నానం చేయాలని, ఉతికిన, ఇస్త్రీ చేసిన బట్టలు వాడాలని, మాంసాహారములు, ఆయిల్ పదార్థాలు తీసుకోవద్దని, ఎసిడిటి, గ్యాస్ ఉన్నవారు మసాలా, వేపుళ్లు, మాంసాహారం, గుట్కా, పాన్‌లు వాడవద్దని, నిమ్ము, ఆయాసం ఉన్నవారు వేడి వేడి ఆహారములు తీసుకోవాలని, మాంసాహారము, చల్లని పదార్థాలు తీసుకోవద్దని, కీళ్లు, కండరాలు నొప్పులు ఉన్నవారు పాలు, పండ్లు ఎక్కువగా వాడాలని, మాంసాహారం, మసాలాలు, ఆయిల్ పదార్థాలు వాడకూడదని, వైరల్ జ్వరాలు ఉన్నవారు విశ్రాంతి తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని, మెత్తని ద్రవ పదార్థాలు తీసుకోవాలని, మలబద్ధకం ఉన్నవారు పీచు పదార్థాలు, కాయగూరలు, ఆకుకూరలు వాడాలని, నీళ్లు ఎక్కువగా తాగాలని, అరటి, జామ పండ్లు ఎక్కువగా తినాలని అన్నారు. ప్రతి నెలలో ఒక క్సారి నులి పురు గుల మాత్ర వాడాలని, ఆస్పత్రిలో ఇంజెక్షన్ చేయించుకున్న తర్వాత అరగంట సేపు కూర్చోవాలని, డాక్టర్లు చెప్పిన విధంగా మందులు వాడి నియమాలు పాటిస్తే తొందరగా అనారోగ్య సమస్యలు తగ్గుతాయని అన్నారు. గ్రామ ప్రజలకు, పరిసర గ్రామాల ప్రజలకు, పెద్ద ఆపదలో ఉన్నపుడు అత్యవసర ఆరోగ్య సమస్యలలో ఉచితంగా దగ్గరలో ఉన్న పెద్ద వైద్యశాలకు పంపించుటకు ఉచితంగా రెండు ఆంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామన్నారు. స్థానిక ప్రజలంతా ఉచిత వైద్యమును, సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సదస్సులో వైద్యశాల ఏవో సతీష్, ల్యాబ్ సీనియర్ టెక్నిషియన్ రాంబా బు, ఫార్మసీ గోపి, ల్యాబ్ అసిస్టెంట్ లక్ష్మణరావు, నర్సింగ్ సా ట్ఫ్ పుష్పలత, కవిత, విక్రం, నవీన్, గోపి, తేజస్విని, సుభాని, మల్లికార్జున్‌రావు, నాగరా జు, హుస్సేన్, రామనర్సమ్మ, సైదులుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నల్గొండ. ప్రభాతవార్త. మే 21

ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా నుండి 11376 మంది సాధారణ విద్యార్థులు, 1578 మంది ఒకేషనల్ విద్యార్థులు, మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలుఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ,మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు . 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని, పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు . మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దవూర మే 21 ప్రభాతవార్త

బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు, గదులు, హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను, ఓపి రిజిస్టర్ ను పరిశీలించి ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని సంబంధిత మెడికల్ అధికారి డాక్టర్ నగేష్ ను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. ఈ నెల గర్భిణీ స్త్రీలు ఎంతమంది కాన్పు కోసం ఉన్నారో వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూమరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ రాజ్ కుమార్, ఎంపీడీఓ సుధీర్ కుమార్, మండల వైద్యాధికారులు నగేష్, శ్రీనివాస్, ఆదిత్య, ఎంఈఓ తరి రాము, సీహెచ్ఓ శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్ నిర్మల, ఎం ఎల్ హెచ్ పీత్రివేణి, సూపర్ వైజర్లు సువర్ణ కుమారి, రాజు, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీను, సబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మే 21 ప్రభాతవార్త తిప్పర్తి



రైతులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్ అన్నారు తిప్పర్తి మండలంలోని రైతులకు 2025 వానాకాలం పంటల సాగుకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు అందుబాటులో ఉన్నాయి అని ప్రతి రైతు పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవాలని దీనివల్ల ఎక్కువ మందులు వాడడం తగ్గుతాయని పచ్చిరొట్ట ఎరువుల వల్ల అధిక దిగుబడులు వస్తాయని అన్నారుజీలుగ విత్తనాల 30 కేజీల బస్తాను సబ్సిడీపై రూ.2137.50/లకు, జనుము విత్తనాల 40 కేజీల బస్తాను సబ్సిడీపై రూ.2510/లకు అలాగే వరి పంట సాగుకు అవసరమయ్యే విత్తనాలు శ్భ్య 1010 రకం 25ర్ణ్ణీ బస్తాను శ్భి.960/లకు, శ్భ్య రీవిలీ 118 రకం 25 ర్ణ్ణీ బస్తాను శ్భి.960/లకు ,శ్భ్య తీశిగి రకం 25ర్ణ్ణీ బస్తాను శ్భి.1137.50/లకు అందజేస్తున్నట్లు తెలిపారు శితిదిళీ తిప్పర్తి నందు ఇవ్వబడును!! . తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తిప్పర్తి లోని సింగిల్ విండో కార్యాలయంకి రావలెను. సంప్రదించవలసిన ఫోన్ వివీ 9948065043, 9704655715. వ్యవసాయ అధికారి సన్నీ రాజు కోరారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

నిడమనూరు ప్రభాతవార్త మే 21



నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కంప సాగర్ లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో కృషి విజ్ఞాన కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షతనతో ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాగు ఖర్చును తగ్గించి అధిక నికర ఆదాయం పెంపొందించేందుకు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం అనగా రసాయన ఎరువులు వాడకం సాగునీటిని ఆధార్ చేయడం అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి రిషిత.. సందర్భంగా మాట్లాడుతూ పామ్ ఆయిల్ బత్తాయి కూరగాయలు సాగు గురించి వివరించడం జరిగింది. విస్తరణ అధికారి క్రాంతి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాముఖ్యత గురించి వివరించారు తెలంగాణ విత్తనాభివృద్ధి విత్తన అధికారి మాట్లాడుతూ విత్తనలభ్యత , మంచి రకాలు దిగుబడి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ కమిటీ డైరెక్టర్, శేఖర్ రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

గట్టుప్పల్,21మే,ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంటులో చట్టం చేయాలని రైతుసంఘం నాయకులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచట్టాలను, విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాలకోసం ప్రభుత్వరంగసంస్థలను ప్రైవేట్‌పరం చేస్తుందన్నారు. పోరాటి సాధించుకున్న 44కార్మిక చట్టాలలో 29చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్పుచేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్‌లు అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారన్నారు. అనంతరం రైతుసంఘం నూతన మండలకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ముసుకుబుచ్చిరెడ్డి, కార్యదర్శి గా చాపల మారయ్య, సహాయ కార్యదర్శులుగా అచ్చిన శ్రీనివాస్, పడసబోయిన వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా రాచమల్ల వెంకట్‌రెడ్డి, దోటి గాలయ్యలతోపాటు మరో 11మంది తో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# అద్దె భవనాలే దిక్కు.. సొంత భవనాల నిర్మాణం ఎప్పుడో..

**- సొంత భవనాలు లేని ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు**
**- ఆదాయం మెండుగా ఉన్న సొంత భవనాలు లేక ఇబ్బందులు**

*హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్‌లో రా ష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్నిచ్చే ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలే దిక్కువ

దంతో ఈ శాఖల అధికారులు, అక్కడకు అవసరాలకు వచ్చే ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గకేంద్రంలో ఉన్న ఈ ప్రధాన శాఖల కార్యాలయాలు నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ శాఖలైన గడిచిన 40 సంవత్సరాలకుపైగా ఈ రెండు ప్రధాన కార్యాలయాలకు అద్దె భవనాల్లోనే చాలీచాలని వసతులతో కొనసాగుతుండటం వల్ల ఇక్కడ పనిచేసే అధికారులు, కార్యాలయాలకు వచ్చే నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధు లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో బాలికల పాఠశాలల వెనుకభాగంలో వ్యవసాయ గోదాం సమీపంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం పూర్తిగా శిధిలా వస్థలో ఉండటంతోపాటు కనీస వసతులు లేకపోయినా అధికారులు ఇక్కడ తమ శాఖపరమైన కార్యక్రమాలు, విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న సంఘటన లు ఉన్నాయి.




అలాగే కోదాడ రోడ్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఒక ప్రైవేట్ అద్దె భవనంలో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయానికి నిత్యం వం దలాది మంది తమ భూముల అమ్మకాలు, కొనుగోలు విషయంలో రిజిస్ట్రేషన్ల నిమిత్తం వస్తూ పోతు ఉండటం జరుగుతుంది. కానీ ఈ అద్దె భవనం ఉన్న కార్యాల యంలో కనీస వసతులు లేక అధికారులు, రిజిస్ట్రేషన్‌కు వచ్చే వినియోగదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

ఈ రెండు కార్యాలయాల్లో అధికారులు ఉండటానికి కావలసిన కనీస వసతులైన ఆఫీస్ గదులు, ఫర్నీచర్, ఇతర అవస్థాపన సౌకర్యాలు కొరవడటం వల్ల నిత్యం ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లు అందులో పని చేస్తున్న సిబ్బంది వాపోతున్నారు. ప్రభుత్వానికి కోట్లల్లో ప్రతి నెల ఆదాయాన్నిచ్చే ఈ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించే విషయంలో ఉన్నతాధికారులు, గతంలో ఇక్కడ ఉన్న పాలకులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ఈ అద్దె భవనాలకు



ప్రతి నెల వేల రూపాయలు అద్దె చెల్లిస్తూ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నా తమ సమస్యను పరిష్కరించేందుకు పట్టణంలో నూతన భవనాలను నిర్మించి సహకరించాలని సంబంధిత అధికారులు, సి బ్బంది. ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఎన్నో ప్రభుత్వ శాఖలకు సొంత భవనాలు నిర్మించారని ఇటీవల ప్రభుత్వ జూని యర్, డిగ్రీ కళాశాలకు రూ.11 కోట్లకుపైగా నిధులు ఇచ్చి అదనపు తరగతి గదులు నిర్మించినట్లుగానే ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తే ప్రజలకు, అధికారులకు ఈ కార్యాలయాల్లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఇక్కడి మేధావులు, పట్టణ ప్రముఖులు పేర్కొంటున్నారు.

## మునగాల లో భారీ వర్షం

*మునగాల మే 21 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం తొలకరిజల్లు భారీగా కురవడం జరిగింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్ల పడిపోయింది. గత వారం రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వృద్ధులకు ఉపశమనం ఇచ్చింది. ఇది ఇలా ఉంటే రైతన్నలకు ఈ తొలకరి జల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈనెల 25 నుండి దుక్కులు దున్నేందుకు సిద్ధమవుతున్న రైతులకు అకాల వర్షం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. వర్షం కారణంగా చిన్నచిన్న కుంటలలో చెరువుల్లో నీరు చేరడం జరిగింది. గంటపాటు ఎడతెరిపిలేని వర్షం కారణంగా ఒక్కసారిగా వీధులు జలమయమయ్యాయి. భారీగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చినప్పటికీ ఏ ఒక్కచోట ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

## కేసిఆర్‌కు నోటీసులు రాజకీయకుట్ర

*హుజూర్ నగర్ రూరల్ , మే 21,ప్రభాతవార్త :*



కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిన కమిషన్ విచారణ పూర్తిఅయి తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తుంది అంటూనే ఉద్యమ నేత కేసిఆర్ ను విచారణకు రావాలని నోటీసులు అందించడం రాజకీయ కుట్రలో భాగమైనని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు.బుధవారం వేపలసింగారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ ప్రజలతాగు, సాగునీటి అవసరాలను తీర్చి తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసి తెలంగాణను దేశంలోనే ధాన్యాగారంగా మార్చారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం సిఎం కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్డిఎస్ఏ రిపోర్టును తుంగలో తొక్కి రైతుల భూములను ఎండ బెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ముసుగులో కేసిఆర్ పై రాజకీయ కుట్రకు తెరలేపారన్నారు. .చెత్తలి నిర్ణయాలు మతిలి చేష్టలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటుందన్నారు. ఇకనైనా చిల్లర రాజకీయాలు మాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అన్నెం శిరీషకొండారెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోజువారి మందులతో క్షయవ్యాధి నివారణ సాధ్యం

*హుజూర్‌నగర్ రూరల్,మే21,ప్రభాతవార్త:*

క్షయవ్యాధిని సకాలంలో గుర్తించి రోజువారి మందులతో వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని మండల వైద్యాధికారి వేణుగోపాల్ నాయక్ అన్నారు.బుధవారం లక్కవరంలో క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం,బరువు తగ్గటం, కళ్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని,క్షయవ్యాధి నిర్ధారణ అయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుం దన్నారు.అంటువ్యాధుల్లో ఒకటైన క్షయ వ్యాధి సోకిన రోగి నిర్లక్ష్యం గా వ్యవహరించినట్లయితే ఏడాదిలో ఆ ప్రాంతంలో ఉండే 12నుంచి15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నదని చెప్పారు.లక్షణాలు గుర్తించిన ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మ,లాబ్ టెక్నీషియన్ రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్,వరలక్ష్మీ, ఆశాకార్యకర్తలు శార, హర్షకుమారి,సుజాత పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశానికి రాజీవ్ గాంధీ పితామహుడు

*అనంతగిరి మే 21 ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ఆధునిక భారతదేశానికి పితామహుడు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆలోచన విధానాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని అన్నారు.40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ,భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించినవారిలో అతి పిన్న వయస్కుడు అని చెప్పారు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ



తీవ్రవాదులు ఎల్.టి.టి, ఈ చేసిన మానవ బాంబు దాడిలో మృతి చెందడం బాధాకరమన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.రాజీవ్ గాంధీ 1991 మే 21న మరణించిన రాజీవ్ గాంధీ కలలు, దృష్టి, ఆయన నిబద్ధత భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా మార్చాయి అని తెలిపారు.సాంకేతికత, టెలికాం,వికేంద్రీకరణపై అతని విప్లవాత్మక ఆలోచనలు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చాయి అని తెలిపారు.అంతేకాదు రాజీవ్ గాంధీ గొప్ప మనవుడని,ఆయన ఆలోచన విధానాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,ముత్తినేని కోటేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ పొచ్చా బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు సాదె కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు,రామినేని అప్పారావు,మీసాల లక్ష్మీ నారాయణ,మేకల శీను,రామినేని శీను, కీత లక్ష్మీ నారాయణ, రామినేని సైదమ్మ,చిత్తలూరి వీరబాబు,గోపతి నరసయ్య, బత్తిని రాజయ్య,మీసాల రాజేష్ ,కొండమడుగుల నరేష్ ,దుద్దేల నరేష్, ఇరుగు మధు, సాదె సతీష్, రవీందర్,పున్నవెల్లి సీతయ్య, బత్తుల శ్రీను ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*.జిల్లా నుండి 11376 జనరల్,1578 ఒకేషనల్,మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరు.*
*ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు.*
*ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్ష నిర్వహణ*
*జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్*

*నల్గొండ. ప్రభాతవార్త. మే 21*

ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా నుండి 11376 మంది సాధారణ విద్యార్థులు, 1578 మంది ఒకేషనల్ విద్యార్థులు, మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలుఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ,మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు . 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు . మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

త్రిపురారం. ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని, ఆధునిక సాంకేతిక ఆధ్యుడు రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ గాంధీజీ కలలు గ న్న గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్, నగరపాలిక బిల్లులను ప్రవేశపెట్టి స్థానిక సంస్థల పాలనలో రిజర్వేషన్లు కల్పించడం, ఆధునికతను అందు బాట్లోకి తీసుకొచ్చేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక విప్లవానికి నాందిగా ఐటి అభివృద్ధి తో పాటు కంప్యూటర్ ను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, చిలుముల శీను, గట్టు యాదగిరి,ధనవత్ పద్మ, సైదులు గౌడ్, వేణు, హుస్సేన్, రవి నాయక్,



అనిల్ తదితరులున్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో.... రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్,పి బి రవి, అంజి యాదవ్, పండు, శీను, సందీప్ తదితరులున్నారు.

## దేశ సమగ్రతకు పనిచేసిన రాజీవ్ సేవలు చిరస్మరణీయం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త





దేశ ప్రధానిగా దేశ సమైక్యత సమగ్రతలకు ప్రాణం, త్యాగం చేసిన మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీసేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడకాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం రాజీవ్‌భవనం, రాజీవ్‌చౌక్‌లవద్ద నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని రాజీవ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి టెలికం, ఐటి రంగాల అభివృద్ధితో పాటు73,74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్, నగర పాలిక బిల్లును ప్రవేశపెట్టి పరిపాలనావి కేంద్రీకరణకు నాందిపలికారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, దీరావత్ స్కైలా బ్‌నాయక్,మహబూబ్‌అలీ, పడిమర్రి నర్సింహ్మారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూబాలు, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు సలీం, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, అజారుద్దీన్, చాంద్‌పాషా, బంటు లక్ష్మినారాయణ, రవినాయక్, మర్రి ఎలియాస్,మోహిజ్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ రోడ్ లో ఫుట్ పాత్ లపై డబ్బాలు తోపుడు బండ్ల తొలగింపు

మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త





పట్టణంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ట్రాఫిక్ సమస్యను తొలగించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు నడుం బిగించారు... ప్రధానంగా సాగర్ రోడ్లో ఫుడ్ పాతులపై ఉన్న తోపుడు బండ్లు డబ్బాలను తొలగించేందుకు సమాయత్తమయ్యారు... రోడ్డు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండటంతో పట్టణ ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతుండగా... ఏళ్ల తరబడి చిరు వ్యాపారాలని నమ్ముకుని బ్రతుకులు ఎలా తీస్తున్నామని, ఇప్పుడు తొలగిస్తే మాకేటి దిక్కంటూ చిరు వ్యాపారులు గగ్గోలు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, ఎస్సైలు రాంబాబు,నాగేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్ , సిబ్బంది సాగర్ రోడ్డులోని ఫుడ్ పాత్ లపై ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు బడ్డీ కొట్లను తొలగించి వెనకకు జరిపించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. గత 30 సంవత్సరాలుగా రోడ్ల పైన చిరు వ్యాపారాలు చేసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు వ్యాపారాలను తొలగిస్తే తమ జీవనోపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న తాజా మాజీ కౌన్సిలర్లు జానీ పాషా, ఆలగడప గిరిధర్ లు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తోపుడు బండ్లను ఫుట్ పాత్ కిందికి జరిపి పెట్టుకుంటారని, కొంత సమయం ఇచ్చి వెసులుబాటు కల్పించాలంటూ అధికారులను కోరారు. కాగా ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు అధికారులు ఎమ్మెల్యే సహకారంతో ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నామని, పరిస్థితి అర్థం చేసుకొని అందరూ అక్కడికి తరలి వెళ్లాలని పోలీసులు కోరారు. కాగా ఎన్నో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యలు తొలగి రోడ్లు విశాలంగా మారడంతో పట్టణ ప్రజలు పోలీస్ చర్యలను హర్షిస్తున్నారు. మరో పక్క ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా తమ షాపులకు అడ్డుగా తోపుడు బండ్లు డబ్బాకోట్లతో ఆక్రమించడం వలన తమ వ్యాపారాలకు అడ్డంకిగా మారిందని దుకాణదారులు ఆర్టీసీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేయటంతో వారు అక్కడికి చేరుకొని వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కొందరు ఆర్టీసీ సిబ్బందితో వాగ్వి వాదానికి దిగారు. తమ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి దుకాణాలు ఏర్పాటు చేయరాదు అంటూ ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు .కాగా ఆర్టీసీ అధికారుల నిరక్ష్యం వైఖరి వల్లనే ఆక్రమణలు పెరిగాయని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## మిర్యాలగూడలో అరుదైన అపరేషన్ 6కిలోల క్యాన్సర్ గడ్డ తొలగింపు

మిర్యాలగూడ, మే 21 ప్రభాతవార్త



మహిళ కడుపులో నుండి 6కిలోల క్యాన్సర్ గడ్డను బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని అరవింద్ మల్టిస్పెషాలిటిహాస్పిటల్‌లో అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించి గడ్డను తొలగించినట్లు డాక్టర్ కత్తుల అరవింద్ తెలిపారు. డాక్టర్ తెలిపిన వివరాలుఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రానికి చెందిన సోమ పద్మ అనారోగ్యంతో అసుపత్రిలో చేరగా వైద్య పరీక్షల అనంతరం కడుపులో గర్బసంచికి గడ్డ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్ శస్త్ర చికిత్స చేసి తొలగించినట్లు తెలిపారు. అరుదుగా చేసే అపరేషన్ విజయవంతం కావడం పట్ల రోగి బంధువులు అనందం వ్యక్తం చేశారు. సిబ్బంది రమేష్‌లున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

తిరుమలగిరి మే 21 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రం లో భారతదేశ మాజీ ప్రధాని గా అత్యుత్తమ సేవలందించి నూతన సంస్కరణలకు పునాదివేసి కంప్యూ టర్ భారతదేశానికి తీసుకొచ్చి ప్రపంచం లో భారతదేశ గౌరవాన్ని పెంచిన సంఘసంస్కర్త భారతరత్న గ్రహీత రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించితుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామేలు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కును తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు ఆయన అడుగుజాడల్లో పతి కాంగ్రెస్ కార్యకర్త నడవాలని తెలిపారు ఇలాంటి సంఘసంస్కర్త వర్ధంతి చేయడం ఎంతో గౌరవం అని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర్ జనార్ధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూలా అశోక్ రెడ్డి పిఎస్‌పి చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ జమిలాల్ కందుకూరి లక్ష్మయ్య కందుకూరు అంబేద్కర్ అబ్బాస్ ప్రేమ్చంద్ అంగాల దానయ్య వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**నేరేడుచర్ల మే 21 ప్రభాతవా ర్త**

భారత మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి తక్కువ వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఐటీ సాంకేతిక రంగం ద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామీగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన నాయకుడిగా యువ ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు, భారతదేశంలో ఏర్పాటైన ఐటీ సాంకేతిక పరిజ్ఞానమే నేడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడి అభివృద్ధి పదంలోకి దూసుకుపోతుందనతానికి నిదర్శనమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరిప్రకాష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు చింతమల సైదులు మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ నాయకులు రాచకొండ అజయ్ పాండు నాయక్ తోట శ్రీనివాస్ లీలామనుష్ రెడ్డి గుంటూరు శ్రీను సతీష్ పిచ్చయ్య జానయ్య రవి సతీష్ పాల్గొన్నారు

## అంబరాన్నంటిన తిరంగా ర్యాలీ.

**నేరేడుచర్ల, మే 21:**

ఆపరేషన్ సిందూర్ లో భారతదేశ సైనికులు పాక్ ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి సత్తా చాటి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పివిజయ కేతనం ఎగరవేసినందుకు మద్దతుగా బుధవారం నేరేడుచర్లలో నిర్వహించినతిరంగా ప్రదర్శన అంబరాన్నంటింది, రాజకీయాలకు అతీతంగా త్రివర్ణ పతాకాలు చేతబూని ఉత్సహంగా జై భారాత్, భారత్ మాతాకీ జై నినాదాలతో వీధులుమారుమోగాయి, స్థానిక అన్ని వీధుల్లోప్రదర్శననిర్వహించారు, ఈ ర్యాలీలో చల్లా శ్రీలత రెడ్డి, సంకినేని వరుణ్, కొణతం సత్యనారాయణ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, కొణతం నాగిరెడ్డి. దూళిపాళ ధనుంజయనాయుడు, సరికొప్పుల నాగేశ్వరరావు, పేరబోయిన వీరయ్య, కొత్తా లక్ష్మణ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి. తాళ్ళూరి రమేష్, ప్రార్థన పోయినవిజయ్ కుమార్, జింకల బాస్కర్, యారవ సురేశ్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, కాలం నాగయ్య, దేవి రెడ్డి నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, రాచకొండ శేఖర్, జూలూరు అశోక్,



ఊటుకూరినటరాజ్, గెల్లి శ్రీనివాస్, వీరవల్లి కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల జగతయ్య, కొనతం చిన్నలచ్చిరెడ్డి, అనిల్ గుప్తా శ్రీను, ఆంజనేయులు, గంధం శావయ్య, మా శెట్టి సైదయ్య, శంకర్ రెడ్డి, మా శెట్టి మోహన్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి గోపాలకృష్ణ, కట్టమూరి మధు, మర్రి నాయక్, ఒరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ మే 21 ప్రభాతవార్త**

నియోజకవర్గకే ంద్రంలోని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషి చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కు మార్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డులో అవసరమైన కొత్త గోదాంల నిర్మాణానికి, పాత గోదాంల మరమ్మతులకు కావలసిన నిధు లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని మేళ్లచెరువు, చింతలపాలెం మండలకేంద్రాల్లో నూత నంగా గోదాంల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని రెవిన్యూ, మార్కెటింగ్ అధికారులను కోరారు. మార్కెట్ కమిటి అధికారులు, పాలకవర్గ ం మార్కెట్ కమిటి అభి వృద్ధి కోసం ఖమ్మం, మిర్యాలగూడ, సూర్యాపేటలతోపాటు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట



మారె ్కట్ యార్డులను పరిశీలించి అక్కడ ఉన్న సౌకర్యాలు, అభి వృద్ధిని పరిశీలించి హుజూర్‌నగర్ వ్యవ సాయ మార్కెట్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. కొత్తగా ఎన్నికైన మార్కెట్ కమిటి పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమర్ధవంతంగా, పారదర్శకంగా పనిచేసి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా మారె ్కట్ కమిటి చైర్మన్ రాధికా అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు అంతర్గత రహదారులతోపాటు పశువుల సంత నిర్వహించడానికి అలాగే కోల్డ్ స్టోరేజ్ ఏరా ్పటుకు సహకరించాలని కోరగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్‌కు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తా నని తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఉన్న సివిల్ సప్లయ్ గోదాం స్థలం, మారె ్కట్ యార్డు స్థలాలు ఆక్రమణకు గురికా కుండా పాలక వర్గం, సంబంధిత అధికారులు చర ్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, ఏడిఏ రవినాయక్, ఏవో స్వర్ణలత, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, రామచంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు సాముల శివారెడ్డి, యరగాని నాగన్నగౌడ్, రైస్ మిల్లర్ ్స నాయకులు గజ్జ ప్రభాకర్, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, సెక్రటరీలు కె.శ్రీధర్, ఎం.ఎ.ఘని, మారె ్కట్ కమిటి డైరెక్టర్లు నాగుల ్మీరా, సైదిరెడ్డి, శ్రీనివాసరావు, మోదాల వెంకన్న, లచ్చుమళ్ల నాగేశ్వరరావు, కోటయ్య, భూక్య

# భారతదేశ సాంకేతిక ప్రగతికి బాటలు వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

## - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ మే 21 ప్రభాతవార్త**

భారతదేశ అభివృద్ధిలో భాగంగా సాంకేతిక ప్రగతికి బాటలు వేసిన గొప్ప నాయకుడు, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ వి గ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించి మాట్లాడుతూ భారతదేశంలో ఇందిరాగాంధీ తర్వాత 40 సంవత ్సరాల పిన్న వయసులోనే ప్రధానమంత్రిగాపదవి చేపట్టిన తర్వాత దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ఎన్నో



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశానికి ప్రపంచంలోనే గొప్ప స్థానం వచ్చేందుకు కృషి చేశారన్నా రు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశంలో గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. 1982లో దేశంలో ఆసియా క్రీడలను సమర్ధవంతంగా నిర్వహిం చిన ప్రధాన మంత్రి రాజీవ్ అన్నారు. 1991లో మనదేశంలో అత్యున్నతమైన పురస్కారం భారతరత్న ఆయన మరణానంతరం పొందారని, ఆయన సేవలను కొని యాడారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున ్రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మాజీ ము న్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎండి. అజీజ్‌పాషా, మన్సూర్ అలీ, మజీద్ మేస్త్రి, కోలపూడి యోహాన్, మేళ్లచెరువు ముక్కంటి, తేజావత్ సైదులునాయక్, ఇట్టిమళ్ల బెంజిమన్, తేజావత్ రవినాయక్, జక్కుల మల్లయ్య, జక్కుల నరేందర్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కుక్కడపు మహేష్‌గౌడ్, గూడెపు శ్రీనివాస్, సమ్మెట సుబ్బరాజు, అయిల వెంకన్నగౌడ్, కొత్తూరు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్‌ను పరామర్శించిన రేగట్టె

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 21:** ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల సర్దార్ పాపారాయుడు ఇటీవలి కరెంటు స్తంభం నుంచి పడి తవ్రంగా గాయపడి నల్గొండలోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణతో కలిసి ఆయనను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.




## నేటి హనుమజ్జయంతికి ముస్తాబైన ఆలయాలు





**నేరేడుచర్ల మే 21 ప్రభాతవార్త**

ఈనెల 22న గురువారం హనుమజ్జయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించడానికి నేరేడుచర్ల లోని ఆలయ కమిటీలు ముస్తాబు చేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు, ప్రత్యేక అభిషేకాలు ,మోటార్ సైకిల్ ర్యాలీలు, హనుమాన్ చాలీసా పారాయణాలు చేయడానికి ఆయా కమిటీలు సిద్ధం చేశారు, ఆలయ ఆవరణ లను కాషాయ జెండాలతో అలంకరించారు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉదయం7 గంటలకు పాత నేరేడు చర్ల లో ని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడానికి, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఉదయం 630 గంటలకు పంచామృతాలతో అభిషేకము విశేషఅలంకరణ,11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము, తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో ఉదయం 600 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, ఉదయం 900 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం ను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడానికి ఆయా ఆలయ కమిటీలు సర్వం సిద్ధం చేశారు

## వాసవి క్లబ్ మజ్జిగ పంపిణీ

**నేరేడుచర్ల మే 21 ప్రభాతవార్త**



నేరేడుచర్లలో వాసవి, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద బుధవారం ప్రముఖ వ్యాపారవేత్త జూలూరు అశోక్, రజిత ల పెళ్లిరోజు సందర్భంగామజ్జిగ, తాగునీరు పంపిణీ చేసి ఫ్రూట్ కట్ చేశారుఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీప్రసన్న, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఐతా కృష్ణ సుమంత్ కార్యదర్శి వాసు కోశాధికారి చెరుకు రాము వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి కార్యదర్శిచెరుకు చెరుకుకవిత తాళ్లూరు శ్రీనివాస్, నోముల రామారావు , ఊటుకూరి నటరాజ్ ఒరుగంటి శ్రీనివాస్ ,అనిల్, చందా కిషన్, లక్ష్మణ్ బాల వెంకటేశ్వర్లు, అంబటి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**హుజూర్‌నగర్ రూరల్,మే 21,ప్రభాతవార్త:**



మండలంలోని గోపాలపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బుదవారం ఘనంగా పూజలు నిర్వహించారు . స్వామివారికి మన్యునాక్తాభిషేకము ,నాగవల్లి దళాలతో అర్చన, ఆరగింపు, మంగళాశాసనం నిర్వహించారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు . కార్యక్రమంలో ఈవో టి వెంకట చలపతి ,అర్చకులు అలహరి నరిసింహాచార్యులు ,మూడుంబై అన్వేష్ కుమార్ చార్యులు ,సిబ్బంది , గోపాలపురం గ్రామ ప్రజలు ,భక్తులు పాల్గొన్నారు.

## పనిచేయని ఇన్చార్జి కార్యదర్శి, ప్రత్యేక అధికారితో ఇబ్బంది పడుతున్న ప్రజలు



*రాజాపేట, మే 21 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన రాజపేట లో ప్రజల సమస్యలు రోజురోజుకు పేరుకుపోతూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడం ప్రత్యేక అధికారుల పాలనలతో ప్రజల సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీనితోడు మండల కేంద్రమైన రాజపేట గ్రామపంచాయతీకి ఇన్చార్జి కార్యదర్శి మరింత తలనొప్పిగా మారింది. సమస్యల పట్ల స్పందించకపోవడం, రెండు గ్రామపంచాయతీల బాధ్యతతో అందుబాటులో ఉండకపోవడం, ఎంపీ ఓ ప్రత్యేక అధికారి కావడం ఇలాంటి కారణాలతో ప్రజల కనీస సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదు. వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అరేయ్ చిత్తు కాగితాలు గా మిగిలిపోతున్నాయి. అంతకుముందు చక్కగా విధులు నిర్వర్తించిన కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ని ఎలాంటి కారణాలు లేకుండానే వేరే మండలానికి బదిలీ చేసి రాజపేట పట్టణ ప్రజలను కష్టాల ఊబిలోకి అధికారులు నెట్టి, సమస్యలు పరిష్కరించని స్పందించని వ్యక్తిని ఇన్చార్జి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించి వేడుక చూడడంతో డిపిఓపై రాజపేట ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తోడుగా మండల ప్రత్యేక అధికారి మండలానికి రాకపోవడం స్పందించకపోవడం రాజపేటకు మరింత శాపం గా మారింది. ఇప్పటికైనా రాజపేటలోని సమస్యల పరిష్కారం, దరఖాస్తులకు మోక్షం కలిగే విధంగా డిపిఓ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి,



*మోటకొండూర్ మే 21 ప్రభాతవార్త*

నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు అనంతరం వారి ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త కంకణ బద్ధులై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు నాయకులు భూమండ్ల శ్రీనివాస్ ,వంగాల మల్లేష్ గౌడ్,రేగు శ్రీనివాస్, కొల్లూరి యాదగిరి, మహిళా నాయ కురాలు బొట్ల కవిత ,రేగు అశోక్, భూమండ్ల ఇస్తారి, బాల్ద శ్రీశైలం, ఎత్తరి బాలరాజు, మోటే అంజయ్య, శివరాత్రి యాదగిరి, రేగు నర్సింలు, రేగు బాలరాజు, గంధ మల్ల స్వామి, బాల్ద మధు, కొల్లూరి రంజిత్, గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## వేణు డాన్స్ అకాడమీ సేవలు అభినందనీయం



*..ఆలేరు మే 21 ప్రభాతవార్త*

వేణు డాన్స్ అకాడమీ సేవలు అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో వేణు డాన్స్ అకాడమీ వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వేసవికాలంలో పిల్లలు సమయం వృధా చేయకుండా, పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, సోదరులు వేణు మంచి నిర్ణయమని అభినందించారు. చదువుతోపాటు పిల్లలను డ్యాన్సులు, ఆటలు, పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జీవన్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

*రాజపేట మే: 21 ప్రభాతవార్త*



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బుధవారం యాదగిరిగుట్ట నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాజాపేట మండల అధ్యక్షుడు మారోజు కుమార స్వామి, ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేశారు.

## నేడు ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు

*రాజాపేట, మే 21 ప్రభాతవార్త*



ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆలయాలు ముస్తాబు అయ్యాయి. గురువారం జరిగే ఈ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ని ం ా ్వ ప ్ ా క ్ ు ల ు చెప్పారు. రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం (భజన మందిరం)లో ఈనెల 22వ తేదీ గురువారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలో, విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలతో అలంకరిస్తున్నారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల సహకారంతో, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఆలయ ట్రస్ట్, అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులు దాతలు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేకంగా విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. గణపతి పూజ, స్వస్తివాచనం, కలశ స్థాపన, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకములు, మాన్య సూక్త అభిషేకములు, సింధూర లేపనం, అష్టోత్తర శత నాగవల్లి దలార్చన, వడమాల సమర్పణ, మంగళహారతి, మంత్రపుష్పం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, మన్యు హోమం, పూర్ణాహుతి, మహా నైవేద్య నివేదన, మహదాశీర్వచనము, పల్లకి సేవ ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మానసిక ఒత్తిడి పడకుండా విద్యాభివృద్ధికి శిక్షణ దోహదం

*రాజపేట మే 21 ప్రభాతవార్త*



విద్యార్థులపై మానసిక ఒత్తిడి పడకుండా విజ్ఞానాభి వృద్ధికి శిక్షణ దోద పడుతుందని ఉపాధ్యాయులే కీలక పాత్ర వహించాలని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు 2వ, రోజు శిక్షణ కార్యక్రమం లో శిక్షణ కోర్సు డైరెక్టర్ విద్యాధికారి చందా రమేష్ పాల్గొని ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. మాతృభాష, గణిత, ఆంగ్లంలోని శిక్షణ మెలకువలను ప్రాథమిక విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరికి రావాలన్నారు. అక్షరలక్యం సాధనకు ప్రతి ఉపాధ్యాయు డు బాధ్యత తో భోధనభ్యసన ప్రక్రియలతో పిల్లలకు మెరుగైన విద్య అందించాలని కోరారు. సహజవాతావరణంలో విస్తృత విజ్ఞానాభివృద్ధికి అద్భుతమైన ప్రయత్నమే శిక్షణ అన్నారు. తెలుగు, గణితం, ఆంగ్లం తో మారుతున్న విజ్ఞాన పోకడల ను అనుసరించి విద్యాభోధన చేయాలనీ ఉపాధ్యాయులను 2గ్రూపులు గా విభజించి తెలుగు,గణితంలలో శిక్షణ టైం టేబుల్ ప్రకారం నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా తెలుగు లో పఠనము లేఖనం గణితం మెలకువలు ఆహ్లాదకరమైన వాతావరణంలో శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు గా నమిల భరత్ కుమార్, కరుణాకర్, మహేందర్,భాస్కర్, నరేష్, సరిత, శ్రీధర్, రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన బీర్ల

*రాజాపేట, మే 21 ప్రభాతవా ర్త*



రాజపేట కు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్ వరలక్ష్మి ్మ దంపతుల కూతురు హారిక భాషల వివాహం బుధవారం జరగగా పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య నవ దంపతులను ఆశీర్వదించారు.

## యాదగిరి గుట్ట



## విద్యార్థుల సంఖ్య పెంచాలి

*ఆలేరు మే 21 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి ్మ అన్నారు. బుధవారం ఆలేరు మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలం లో ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ రెండవ రోజు కార్యక్ర మాన్ని కి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విషయాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు చక్కటి బోధనలు అందించాలని,కోరారు. ఈ కార్యక్రమం లో తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ , చిట్టిబాబు దశమంత రెడ్డి, శివాయ నమః, సురేష్, సతీష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..



*.ఆలేరు మే 21 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రం లో ఇందిరా కాంగ్రెస్ భవనం భారతదేశ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఇజాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, సాగర్ రెడ్డి, అంగడి ఆంజనేయులు, పోరాల సతీష్, సుంకరి విక్రమ్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, గ్యాదపక దీప, బీజన భాస్కర్, తుంగ కుమార్, కర్రె అజయ్, బర్రె రమేష్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి



*రాజాపేట, మే 21 ప్రభాతవార్త*

ర్తాజాపేట మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేణి నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్, పాండవుల బసవరాజు గౌడ్, కోటగిరి పండరి, గోలనకొండ బిక్షపతి, గొల్లైన స్వామి, పొట్ట బత్తిని వెంకటేష్, రేగు సిద్ధులు, సగ్గు లక్ష్మణ్, సురేష్, కొత్త కనకయ్య, పుల్లంగారి పోశయ్య, కిష్టయ్య, శంకరయ్య పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన

*సూర్యాపేట టౌన్, మే 21, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4 వ రోజు బుధవారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన(తమలపాకులతో )నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి 11 పర్యాయాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో



అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు, మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, ధరూరి సంతోష్ కుమార్ ఆచార్యులు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, శ్రీరంగం రాము, కొత్త రజిని, పబ్బా ప్రమీల, నోముల విమల, కక్కిరేణి పద్మ, పబ్బా జయప్రద, పోతుగంటి సునీత, పబ్బా సంధ్య, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యను అందించాలి

**మండల విద్యాధికారి కే గోపాలరావు**

*మోతె మే 21 ప్రభాత వార్త ..*



విద్యార్థులకు పాఠశాల చదువుల పట్ల ఆసక్తి పెరిగేలా గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి కే .గోపాల్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రము లోని కేజీబీవీ లో ఉపాధ్యాయుల వృత్యంతర 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ ముంత శ్రీనివాస్ ,ఆర్ నాగయ్య, చెరుకు సింహాద్రి, ధరావత్ లాలు, వీరస్వామి , బ్రహ్మచారి ,సాయి శ్యామ్, శంకర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అపర భగీరధులకు పాలభిషేకం

*మోతె మే 21ప్రభాత వార్త*



మండల ప్రజల చిరకాల కోరికైనా పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ కు మండల గ్రామాలకు సాగునీటిని అందించడానికి 244 కోట్ల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్రా నీటి పారుదల !! పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల చిత్రపటాలకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో బుధవారం పాలాభిషేకం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిరికొండ సింగిల్ విండో చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకుడు సామా చిన వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాతృనాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గట్టి కొప్పుల వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క ఉపేందర్ రెడ్డి, బొడ్డు సాలయ్య, దోసపాటి చిరంజీవి, తదితరులు పాల్గోన్నారు.

# రిజిస్ట్రేషన్ అనుమతులు రద్దు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అనుమతులను ఎంక్వైరీ కమిటీ నివేదిక ఆధారంగా రద్దు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. పలు ఆస్పత్రులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక వైద్య బృందం విచారణ చేపట్టిందని ఆయన తెలిపారు. ఎంక్వయిరీ కమిటీ నివేదికలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు అందజేసినట్లు డాక్టర్ కోటాచలం తెలిపారు. కమిటీలో డిఎం హెచ్ ఓ, ఆర్టీవో, ఐఎంఏ ప్రెసిడెంట్, సీనియర్ డైరెక్టర్ జిజిహెచ్, విచారణ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకృష్ణ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ అనుమతులను ఎంక్వైరీ కమిటీ ఆధారంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. నివేదికను కలెక్టర్ కు అందజేసినట్లు డాక్టర్ కోటాచలం తెలిపారు.

# కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను స్ఫూర్తితో ప్రజా పోరాటాలను చేస్తాం

*స్యూర్యాపేట టౌన్, మే 21, ప్రభాతవార్త:*

కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) సార్ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్ లో తన విగ్రహాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు అనంతరం సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ జున్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనమని అన్నారు దేశంలో మోడీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నించే ప్రతి ఒక్కరిని చిత్రహింసలకు గురి చేస్తూ ఎన్కౌంటర్లు చేస్తూ రాజ్య హింసను కొనసాగిస్తున్నారు ఆ క్రమంలోనే మావోయిస్టులను, వారితోపాటు అమాయక గిరిజనులను పిట్టల్లాగా కాల్చి చంపుతున్నారని అన్నారు శాంతి చర్చలు చేద్దామని మేధావులు అన్ని రాజకీయ వర్గాలు ముందుకు వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఆటవిక న్యాయాన్ని కొనసాగిస్తుంది ఆ క్రమంలోని ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావుతోపాటు 27 మంది నక్సల్స్ పేరుతో దారుణంగా కాల్చంపారు మా పార్టీ తరపున ఎన్కౌంటర్ను ఖండిస్తూ వారికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ జిల్లాలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మోసలైన్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న,, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్ ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వీరబాబు కట్టా రమేష్ గొడ్డలి లింగన్న తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

# డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్న కుమార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట )*



సూర్యాపేట డిఎస్పీగా వి. ప్రసన్న కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. సైబరాబాద్(డబ్ల్యూ సి ఎస్ డబ్ల్యు) అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై సూర్యపేట డిఎస్పీగా ప్రసన్నకుమార్ ఇక్కడికి వచ్చారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

*నాగారం మే 21 ప్రభాత వార్త*



భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు బుధవారం నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండే అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం జాజుల వీరయ్య కొండ మల్లేష్ ఎలమ కంటి సోమయ్య బండ గొర్ల జనార్ధన్ న్ మంగదుడ్ల దశరథ ఎర్ర యాదగిరి బుక్క శ్రీను భయ్యం వెంకన్న బోయిని లింగమల్లు గద్దల సైదులు చిప్పలపల్లి సోమయ్య కొలిపాక సాయికుమార్ సలీం జాన్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 199394 ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ మిత్రునికి హార్దిక సాయం

*తిరుమలగిరి మే 21 ప్రభాతవార్త.*

199394 ఎస్ ఎస్ సి బ్యాచ్ చెందిన తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన ఎస్.కె మక్బుల్ తండ్రి హుస్సేన్ ఇటీవల మరణించడం జరిగినది వారికి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో దుంపల కృష్ణారెడ్డి పయ్యంల వెంకన్న బేతు ఎర్రయ్య కొంపెల్లి బుచ్చిమలు లోడే ఎల్ల గౌడ్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు



# ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద తాటి రామచంద్రం సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. భారత ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థలకు నేరుగా నిధులు కేటాయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, ఉప్పు భద్రయ్య, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, బోయ రామచంద్రం, గుండు మల్లయ్యగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, ఎస్.కె.జానీబాబు, బొబ్బిళ్ల రాజేందర్, ఎండి.ఖయ్యూం,



ఎండి.కరీం, బొడిగె బాలక్రిష్ణ, బాబా షరీఫ్, బొంగు జంగయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.రఫీ, టి.శ్రీకాంత్, హన్నుబాయి, ఆవుల ఏసు, నల్ల నరసింహ, బండమీది వెంకటేశం, చింతల సాయిలు, పాక చిరంజీవి, వీరమల్ల సత్తయ్య, ఊదరి నర్సింహ, సామకూర రాజయ్య, యాదయ్య, పందుల రాజేష్, ఎండి.చాంద్‌పాషా, కేతరాజు అచ్చయ్య, మలిగె మల్లేశం, ఊదరి సురేష్, చింతల శివ, గట్టు సాయిసుందర్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఊడుగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా హనుమాన్ జయంతోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతోత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఉదయం ఆలయంలో గణపతిపూజ, స్వస్తి వాచనం, నవగ్రహ మండపారాధన, ధ్వజారోహణ తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, కోశాధికారి పోలోజు శ్రీనివాస్‌చారి, దేవస్థాన ప్రహరి నిర్మాణ దాతలు మూల సుధీర్, డా॥శ్వేతా ప్రియాంకలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజారోహణం, హనుమాన్ యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ భావనారుషి కళానికేతన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొలను రామదాసు, దోర్నాల పద్మరుషి, ఎం.బాలరాజు, రుద్ర యాదగిరి, మెండె మల్లేశం యాదవ్, కర్నాటి జనార్దన్, గుర్రం బాలరాజు, ఎక్కలదేవి శివకుమార్,



సుంకి రవి లావణ్య, సూర భూమేష్, ముత్యాల భూపాల్‌రెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల మోహన్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణ, దండ అరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబు, దేవ రాజు, రుద్ర యాదగిరి, బోగ వెంకటేశం కవిత, వనం పాండు, గజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తీసుకున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని మే 21 రోజు నుంచి 25 వరకు జరుగుతున్న జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత, జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్‌లు అన్నారు. చౌటుప్పల్‌లో బుధవారం జరిగిన సమావేశంలో శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలు అయితే బడుగు, బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు




అవ్వారు గోవర్ధన్, చింతల శివ, లావుడియా రాజు, పల్లె మధు, ఈర్లపల్లి ముత్యాలు, వేముల నాగరాజు, తెగుళ్ల శ్రీనివాస్, పల్లె శివకుమార్, తడక మోహన్, పుట్టల ఉదయ్, మైసోళ్ల నరేందర్, బర్రె రాజు, నరసింహ, వరుణ్, నందు, శివ, కార్తీక్, మధు తదితరులున్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

## డిపిఓ సునంద

సంస్థాన్‌నారాయణపురం, మే 21 (ప్రభాతవార్త)

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి సునంద అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం, కోతులాపురం, మల్లారెడ్డిగూడెం, కంకణాలగూడెం, సర్వేల్ గ్రామాల్లో ఆమె బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధులను అరికట్టవచ్చని, ఇంటి నుంచి చెత్తను అందించే సమయంలో తడి చెత్త, పొడి చెత్తలుగా వేర్వేరుగా అందించాలన్నారు. సగ్రిగేషన్ షెడ్



వద్ద తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు అందరూ కార్యదర్శులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, ఎంపిఓ నర్సింహారావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# గోవిందప్రాలలో మా ఇంటి మణిదీపం

కామేపల్లి, మే 21 (ప్రభాతవార్త):

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కామే పల్లి మండలం గోవింద్రాల2 అంగన్వాడీ కేంద్రంలో బుధవా రం మా ఇంటి మణిదీపం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన మాళోత్ ఉషా నెహ్రూ దంపతులను శాలువా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, సన్మా నించి స్వీట్ బాక్స్, ప్రశంస పత్రంను అందజేశారు.జ న్మించిన ఆడబిడ్డలకు దుస్తుల ను సైతం అందజేశారు.ఆడపి ల్లలను ప్రతి తల్లిదండ్రులు మ గ పిల్లలతో సమానంగా పెంచా లని, వారికి సమాన హక్కులు కల్పించాలని కోరారు.ఆడపిల్ల లను పుట్ట నిద్దాం, చదవని ద్దాం, ఎదగనిద్దాం అన్నారు




# జీలుగ విత్తనాల పంపిణీ

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం రాయితీపై సమకూర్చిన జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యలు అన్నారు. చౌటుప్పల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతులకు సమకూర్చిన జీలుగ విత్తనాలను వారు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జీలుగ విత్తనాలు భూమిలో వేయడంతో పచ్చిరొట్ట ఎరువులుగా మారి భూసారాన్ని పెంచేందుకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, సిఈఓ వై.రమేష్, వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎఎంసి డైరెక్టర్లు చప్పిడి సంజీవరెడ్డి, మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, రైతులు తదితరులున్నారు.

# తప్పిన పెను ప్రమాదం

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)




చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో గల బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెల్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో వెనుకాలే వస్తున్న మరో ట్రావెల్ బస్సు ముందున్న బస్సును వెనుకనుంచి ఢీ కుంది. ఈ బస్సును మరో కంటైనర్ లారీ ఢీకొట్టిది. ఈ ప్రమాదంలో నలుగురికి ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వాహనాలను దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో హైద్రాబాద్-విజయవాడ రహదారి పూర్తిగా ట్రాఫిక్ నిల్చిపోయింది. ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డుపై ఉన్న వాహనాలను పక్కకు తప్పించి రాకపోకలను సుగమమం చేశారు.

# వడ్త్యా రమేష్ నాయక్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ, మే 21, (ప్రభాతవార్త):

భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్ ) పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజా బాంధవుడు వడ్త్యా రమేష్ నాయక్ ను బుధవారం పట్టణంలో ఆయన నివాసంలో విద్యార్థి ఉద్యమ నాయకులు,ప్రముఖ జర్నలిస్ట్ దర్శనం విష్ణు, ఎమ్మార్పీఎస్ కె.గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులు ముదిగొండ వెంకట్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రజా సేవలో నిమగ్నమై ఆపదలో ఆదుకుంటూ మానవత్వాన్ని చాటుకుంటున్న వడ్త్యా రమేష్ నాయక్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే భగత్ చర్యలు సమాజ విచ్ఛిన్న ప్రేలాపనలు

*హాలియా, ప్రభాతవార్త, మే 21:*

సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి, స్థానిక శాసన సభ్యుల పై చేసిన వ్యాఖలు సమాజ విభజన కొరకు విచ్చిన్న ప్రేలాపనలు గా అర్ధరహితమైన అవగాహన లేని ఆరోపణలు మాత్రమేనని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్, మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డిలు అన్నారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతీ పథకంలో అర్హులకు మాత్రమే చోటు ఉండాలని ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదు అనే భావనతో ప్రభుత్వం చేసే చర్యలను స్వాగతించలేని వారిని ఈ నియోజకవర్గం ప్రజా నాయకులుగా గుర్తించక ప్రజా తిరస్కారానికి గురైన మార్పు రాకుండా వ్యవహరించడం బాధాకరం అన్నారు. ఏదైనా చర్చ చేయదలచి అనుకుంటే ఆధారాల తో అవగాహన తో మాట్లాడాలని వారు మాట్లాడిన ప్రతి వ్యాఖ్య నిరాధారమైనవి అని నిరూపించడానికి మేము



సిద్ధమని తాను కూడ వేదిక చెపితే మేధావుల సమక్షంలో చర్చ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక మీదట ఇలాంటి చర్యలు మానుకోవాలి అని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు భాను ప్రసాద్ రెడ్డి, జవహర్ నాయక్, నకిరేకంటి సైదులుమాదిగ, చేరుపల్లి ముత్యాలు, ముజాహర్, అన్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీమనపల్లిలో పడకేసిన పరిశుద్యం ఆందోళనకు దిగిన గ్రామస్థులు

*పెద్ద అడిశర్లపల్లి, 21 మే ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో పారిశుద్ధం పడకేసింది దాదాపు సంవత్సరం నుంచి మోరీలలో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి రోడ్లమీదకి వచ్చి ఇన్డ్లలోకి చేరడం వలన జనాలు రోగాల బారిన పడుతున్నాం అని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం గ్రామం లో ప్రజలు ఎవరి ఇంటి ముందు వాళ్ళు మోరిలలో మట్టి పోసుకుని నిరసనలు తెలియజెస్తుండగా అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులకు ప్రస్తుతానికి సర్ది చెప్పారు. మండల ఎంపీడీఓ గారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండ పోయిందని అన్నారు. అధికారులు గ్రామ అధికారులు పట్టించుకోపోవడం దురదృష్టకరం అని, రాబోయే వర్షాకాలం లో ఇంకా ఎన్నో బాధలు పడవలిసి వొస్తుందో అని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆలా ఉండగానే గ్రామం లో చెత్త కుప్పలు ఎక్కడికక్కడ కనపడుతున్నా అధికారులు మాత్రం మున్సిపాలిటీ వాహనాలు నడవడం లేదు అని వాటిని బాగుచేయడానికి పైసలు



ఎక్కడినుండి తేవాలి అని అధికారులు చెప్పడం చాల విడ్డురంగా ఉందని గ్రామస్థులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మండల ఎంపీడీవో ఆఫీస్ ముందల మురికి నీరుతో నిరసన తెలియజేస్తామని గ్రామస్తులు తెలియజేశారు,

# సిఎఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చండూరు,21మే,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5మంది లబ్దిదారులకు మంజూరు అయిన చెక్కులను గెస్ట్‌హౌస్ వద్ద చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ బుధవారం పంపిణీ చేశారు. చండూరుకు చెందిన ధనలక్ష్మికి రూ.31వేలు, చిలుకూరు శ్రీనివాలుకు రూ.58వేలు మంజూరుకాగా, మొత్తం రూ.89వేల విలువగల చెక్కులను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంచుకొండ సంజయ్, సంకోజు బ్రహ్మం, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, బీనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, గుంటి శ్రీను, జనార్ధన్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

*గట్టుప్పల్,21మే,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలానికి చెందిన కామ్రేడ్ పెదగాని యాదయ్య కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పెదగాని యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని సత్యం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కామ్రేడ్ పెదగాని యాదయ్య ఆశయాలను సాధిస్తామని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. యాదయ్య సేవలు మరువలేనివని, తమతోఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య సతీమణి, మాజీ ఎంపిటిసి పెదగాని శంకరమ్మ, కుమారుడు రామకృష్ణ, భీమగాని రణదీప్, సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, మండలనాయకులు రాపోలు సత్తయ్య, కారింగి శీను, రావుల లక్ష్మయ్య, కందాల ముత్యాలు, మొద్దు రాములు, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న అవగాహా అవగాహన కార్యక్రమం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

ఈ నెల 23న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధ్యక్షతన పోలీసు, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే వానాకాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు, విత్తన, ఎరువుల నిల్వలు, విత్తన అమ్మకాలపై పోలీసు శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, అధికృత పురుగుల మందుల ఎరువులు, విత్తనాలు డీలర్లతో సమావేశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, మండల వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొనాలని కోరారు.

# రేషన్ డీలర్లు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

*నిడమనూరు ప్రభాతవార్తమే 2*



నిడమనూరు మండలంలోనిప్రభుత్వచౌక ధరలదుకాణడీలర్ల తో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బియ్యం పంపిణీ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తహలర్ కృష్ణయ్య తెలిపారు. ప్రతి లబ్ధిదారుని యొక్క ఈ కేవైసీ పూర్తయ్యే విధంగా చూడాలని చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం పొంది రేషన్ కార్డు ఉన్నట్లయితే వారి పేర్లు కూడా తొలగించాలని తెలిపారు చనిపోయిన వారి పేర్లు ఉన్నట్లయితే వారి పేర్లు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. సందీప్, రేషన్ డీలర్ సంఘం నాయకులు నాగేశ్వరావు, చారీ, సైదమ్మ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సీడీపై విత్తనాలు: ఏవో చంద్రిక

*చండూరు,21మే,ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలోని రైతు సేవా సహకారసంఘం, అగ్రోస్ రైతు సేవాసహకార సంఘంనందు సబ్సీడీపై జీలుగ, జనుము అయిన పచ్చిరొట్టె విత్తనాలు వచ్చాయని, రైతులు వినియోగించుకోవాలని ఏవో చంద్రిక తెలిపారు. మండలానికి మొత్తం జీలుగ 39.60 క్వింటాళ్లు, జనుము 4క్వింటాళ్లు వచ్చినట్లు తెలిపారు. జీలుగ 30కెజిల బ్యాగు ధర సబ్సీడీతో రూ.2137, జనుము 40కెజిల బ్యాగు ధర రూ.2510లు రైతులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అవసరం ఉన్న రైతులు తమ ఆధార్ కార్డు, భూమిపాస్ పుస్తకం జీరాక్స్‌లను తీసుకవచ్చి విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. తొలకరిలో పచ్చిరొట్టె విత్తనాలను చల్లుకొని 30 రోజుల తరువాత పూత దశలో భూమిలో కలియదున్నడం వ్లల నత్రజని అధికంగా లభించడం, చౌడు భూములలో చౌడు తొలగి భూమి సారవంతం అవుతుందని, ఇలా చేయడంవల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.

# అతి చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ ప్రధాని

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

అతి చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యి దేశానికి రాజీవ్ గాంధీ ఎనలేని సేవలందించారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. యువతకు ఉపాధి అవకాశం కల్పించే దిశగా దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని అన్నారు. భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇప్పుడు ఎంతో ముందుకు పోయిందంటే ఆనాడు రాజీవ్ గాంధీ వేసిన పునాదే కారణమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.

# కిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన తనిఖీ కొరకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనాథ్ (8977752820), విత్తన ధ్రువీకరణ అధికారి వై.సునీల్!! (7288879682), కమాన్‌పూర్ పోలీస్ జె.రవళి (9550279233)లతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీరు నిరంతరం 24/7 అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజీ 3 పత్తి విత్తనాలు, హెచ్‌టి పత్తి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాల గురించి సమాచారం తెలిస్తే వీరికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడాలని కోరారు.

# గ్రామాల ఆర్థిక, స్వయం సంవృద్ధికి కృషి చేయాలి

మిర్యాలగూడ. మే 21 ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీల ఆదాయాలను పెంచి వాటి ఆర్థిక అభివృద్ధి, స్వయం సంవృద్ధికి కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పారిశుధ్య, తడి పొడి చెత్త సేకరణ, సింగల్ యూజ్ ప్లాస్టిక్, వర్మీ కంపోస్ట్ తయారీ తదితర అంశాలపై మిర్యాలగూడ. దామరచర్ల. అడవిదేవులపల్లి మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామాల్లో పారిశుధ్య పనులతో పాటు, త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్ల సేవలు అభినందనీయమని, వారు గ్రామాలా భివృద్ధికి మరిన్ని మెరుగైన సేవలు లం



చాలన్నారు. గ్రామాల పారిశుధ్య పనుల్లో భాగంగా వీధులను శుభ్రంగా చేయడంతో పాటు తడి పొడి చెత్త సేకరణ చేపట్టి వాటి ద్వారా వర్మి కంపోస్టు తయారు చేసి ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో మీరందరూ సహకరిస్తే నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములయ్యే మీ అందరికీ తమ వంతు సహకారం ఉంటుందన్నారు. అందులో భాగంగానే బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ వర్కర్లకు తమ సొంత డబ్బులతో ప్రతి ఏటా ఆరోగ్య బీమా చేయిస్తామన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం ప్రతి నెల వేతనాలు అందిం చేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య, డీఎల్ పి ఓ లు రాఘవరావు. శంకర్ నాయక్. ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్. పంచాయతీ కార్యదర్శులు నూకల రవీందర్ రెడ్డి. కోడి రెక్క శైలజ. మాధవరెడ్డి. బంటు మహేష్. విజయ్ కుమార్. రాజశేఖర్ యాదవ్. చందర్ నాయక్.జగదీష్. జానకి రాములు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

భువనగిరి, మే 21 ప్రభాతవార్త:



ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా , పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు.కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. జగన్మోహన్ ప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలు విడుదల

## మొదటి విడత 762 రెండో విడత 8191ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలుఉత్కంఠతకు తెరదించినఅధికారగణం

భువనగిరి ,మే 21 ప్రభాతవార్త :

రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పైలెట్ గ్రామాల కింద ఎంపికైన గ్రామాల్లో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసింది .రెండో విడత మరో 8191 ఇళ్లను మంజూరు చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 4 21 గ్రామ పంచాయతీల గాను ఇందిరమ్మ మొదటి విడత, రెండవ విడత కలిపి మొత్తం 8953 ఇండ్లను మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలో గల బోనగిరి మండలానికి మొదటి విడత 116, రెండో విడత 557 మొత్తం 673, బీబీనగర్ మండలానికి మొదటి విడత 53, రెండో విడత 626 మొత్తం 679, పోచంపల్లి మండలంలో మొదటి విడత 67 ,రెండో విడత 425 మొత్తం 492, వలిగొండ మండలం లో మొదటి విడత 22 ,రెండో విడత 586 మొత్తం 608 ,భువనగిరి మున్సిపాలిటీలో రెండో విడత 491 మొత్తం 491 ఇళ్ల చొప్పున నియోజకవర్గం లో మొదటి విడత 258, రెండో విడత 28 80 మొత్తం 31 38 ఇండ్లు మంజూరయ్యాయి. అలాగే ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు మండలంలో మొదటి విడత 47, రెండో విడత 288 మొత్తం 335, ఆత్మకూరు మండలంలో మొదటి విడత 31, రెండో విడత 301, మొత్తం 332 చొప్పున మంజూరయ్యాయి .అలాగే బొమ్మలరామారం మండలంలో



మొదటి విడత 18, రెండో విడత 427 ,మొత్తం 445 ,గుండాల మండలంలో మొదటి విడత 26 ,రెండో విడత 354 ,మొత్తం 380 చొప్పున మంజూరయ్యాయి. మోటకొండూరు మండలంలో మొదటి విడత 11, రెండో విడతలో 265, మొత్తం 276 ,రాజాపేట మండలంలో మొదటి విడత 34 ,రెండో విడత 437 ,మొత్తం 471 ,తురకపల్లి మండలంలో మొదటి విడత 17, రెండో విడత 276, మొత్తం 293, యాదగిరిగుట్ట మండలంలో మొదటి విడత 63, రెండో విడత 348, మొత్తం 411 ఇల్లు మంజూరయ్యాయి. వలిగొండ విలీనం గ్రామాల్లో రెండో విడత 42, మొత్తం 42 ,ఆలేరుమున్సిపాలిటీలో 160, యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి 134 చొప్పున ఆలేరు నియోజకవర్గం లో మొదటి విడత 247, రెండో విడత 30 32 మొత్తం 3279 ఇండ్ల చొప్పున మంజూరయ్యాయి. అలాగే మునుగోడు నియోజకవర్గంలో చౌటుప్పల్ మండలానికి మొదట విడత41, రెండో విడత 500 మొత్తం 541 ,నారాయణపురం మండలంలో మొదటి విడత 24 ,రెండో విడత 459, మొత్తం 483 చౌటుప్పల్ మున్సిపాలిటీలో 300 ఇళ్ల చొప్పున మొత్తం మునుగోడు నియోజకవర్గంలో మొదటి విడత 65 ,రెండో విడత 1259 మొత్తం 1324 ఇండ్ల చొప్పున మంజూరయ్యాయి. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండలంలో మొదటి విడత 59,, రెండో విడత 163 ,మొత్తం 253, మోత్కూర్ మండలంలో మొదటి విడత 46, రెండో విడత 101 మొత్తం మోత్కూర్147, మోత్కూర్ మున్సిపాలిటీలో 154 చొప్పున మంజూరి అయ్యాయి .అలాగే నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలానికి మొదటి విడత 87, రెండో విడత 602 మొత్తం 689 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులకు ఇల్లు మంజూరు అయ్యాయి. మంజూరైన నిర్మాణాలను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# అన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు ఆత్మహత్యాయత్నం




తుంగతుర్తి . మే 21. ప్రభాతవార్తుండల

గ్రామంలోరైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన ఉప్పుల వెంకన్న తమ ధాన్యాన్ని ఏప్రిల్ 15వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తమ కు అయిన 150 బస్తాల ధాన్యాన్ని పోశాడు. ఇప్పటివరకు తమ ధాన్యాన్ని కాంట వేయకపోవడంతో రైతు వెంకన్న నిర్వాహకులపై ఆగ్రహించి తమ ధాన్యాన్ని ఎందుకు కాంటా వేయరని అడిగారు తన కంటే వెనకకు వచ్చిన రైతుల ధాన్యాన్ని కాంటా వేసి తన ధాన్యాన్ని ఎందుకు కాంటా వేయరని తన వెంట తెచ్చుకున్న పెట్రోలు తన పై పోసుకున్నాడు దీంతో పక్కన ఉన్న రైతులు గమనించి అతనిని దగ్గర ఉన్న పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. దీంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు ఇక్కడ జరిగిన విషయాన్ని తెలుసుకొని రైతు ధాన్యాన్ని త్వరలో కాంట వేయమని నిర్వాహకులకు తెలిపారు

# వైభవంగా హోమములు, అర్చనలు, పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, హో మములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు వైభవంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యా ణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమములు, పల్లకీ సేవలు, ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, హారతులు ఘనంగా జరిగాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి ఆలయంలో లక్ష్మి





గణపతి హోమములు, సప ాస్రనామ అర్చనలు, పంచావ ృత అభిషేకములు, గుడ ి సేవలు, విశేష అర్చనలు, పూజ లు ఘనంగా జరిగాయి. ఈ కార ్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజ కువ ార్,న ుదర్శనం ప్ర సాద ాచారు ్యలు, మోప ానకృష్ణమా చార్యు లు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు,చెట్లూరి వాస ుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి : జాన్ వెస్లీ

*మునగాల మే 21 ప్రభాతవార్త*



ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం లు అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు భార్య ములకలపల్లి కుమారి భౌతిక ఖాయం పై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ములకలపల్లి రాములు పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి పాత్ర మరువలేనిదని అన్నారు. పార్టీ నాయకుడిగా ప్రజా ప్రతినిధిగా తన భర్త రాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహాయ, సహకారాలు అందించారని అన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పలకరించేదన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లల విద్యాబాధనలో కృషిచేసేదన్నారు. మునగాల మండలంలో శత్రువుల భారీ నుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో రాములు ఎంతో కృషి చేశారని అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. భర్తకు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండా పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేదని అన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలు జరిగిన సందర్భంగా వాలంటీర్ గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందు వరుసలో ఉండేది అన్నారు.పార్టీ బాధ్యతలో ఉన్న నాయకులకు కుటుంబ బాధ్యతలు చూసే మహిళలు దూరం కావడం చాలా బాధాకరమైన అన్నారు. కుమారి మృతి పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి వ్యక్తం చేశారు.ఈ అంతిమయాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు,డిజి నరసింహారావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్షి ్మ,బండారు రవికుమార్ ఎండి జహంగీర్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు, ఆర్ వెంకట రాములు,ప్రసాద్,నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, డబ్బికారు మల్లేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, చినపాక లక్షీ ్మనారాయణ కల్లూరు మల్లేశం నాగారపు పాండు,కోట గోపి, మట్టిపల్లి సైదులు చెరుకు. ఏకలక్షి ్మ బి. వెంకట్ ,బొప్పన పద్మ జగన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు వట్టపు సైదులు ఎం ముత్యాలు షేక్ సైదా బుర్రి శ్రీరాములు దేవరం వెంకటరెడ్డి నందిగామ సైదులు ఆర్ వెంకన్న శంబయ తదితరులు

# ఓట్ల కోసం రాజకీయాలు..ప్రజల ఇబ్బందులు పట్టని నాయకులు

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 21*



తమ లబ్ది కోసం పాకులాడుతూ మెప్పుకోసం ఓట్ల కోసం మోరీల మీద దుకాణాలు పెట్టించి పట్టించుకోని రాజకీయ నాయకుల కారణంగా నేడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోవడంతో ప్రయాణం అంటేనే నరకంగా మారిన వైనం నార్కట్పల్లిలో చోటు చేసుకుంటున్నా ఎవరీ ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారు.నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో అటు విజయవాడ నుండి హైద్రాబాదుకు వచ్చే వెళ్ళే వాహనాలతో పాటు ఇటు గుంటూరు, నల్లగొండ ల నుండి వచ్చే వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే నల్లగొండ చౌరస్తా వద్ద వెతలు అంతా ఇంతా కావు.గత ప్రభుత్వం హయాంలో రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మోరీలను అసంపూర్తిగానే నిర్మించి వదిలేశారు,దాంతో వాటిపైనే కబ్జా చేసి దుకాణాలను ఏర్పాటు చేశారు.ఎవరిని మందలించినా ఓట్లు పోతాయనే భయంతో పాయకులు నోర్లు మెదపడంలేదు.రహదారిలో ప్రయాణించే వాహనదారులకు, ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడంలేదు.కొద్ది పాటి వర్షానికే రోడ్డంతా నీళ్ళ మయం కావడంతో చౌరస్తా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. బుధవారం కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డు ఎత్తును సమానం చేయకపోవండతో నల్లగొండ వైపు వెళ్ళే రోడ్డు పూర్తిగా నీటిమయం అయ్యింది.వాహనాలకు వెళ్ళే దారి లేకపోవడంతో ఆంబులెన్స్ కు కూడా దారి ఇవ్వకపోవడంతో రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అటు ప్రయాణీకులు ఇటు వాహనదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు.మోరీలను కబ్జా చేసి నీరు పారే వీలు లేకుండా దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల ఇప్పుడు రోడ్డ పైనే నీళ్ళు జామ్ అయ్యాయి,రేపు వీధుల్లో కూడా ఇలాగే జామ్ అవుతాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు తక్షణం చర్యలు తీసుకుని సమస్య పరిష్కారం దిశగా పని చేయాలని లేదంటే ముమ్ముందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అంటున్నారు.

# అమరుల ఆశయాలు సాధించాలి

## పాండు ఘనంగా సుందరి బిక్షమయ్య వర్ధంతి

*గరిడేపల్లి,మే 21, ప్రభాతవార్త*



:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వర్గీయ సుందరి భిక్షమయ్య 9వ వర్ధంతిని బుధవారం కీతవారిగూడెంలో ఘనంగా నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగర పాండు మాట్లాడుతూ సిపిఎం వ్యవస్థాపకుడు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడిచిన సుందరి బిక్షమయ్య ఆశయ సాధ న కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కీతవారిగూడెం గ్రామంలో 30 సంవత్సరాలు సర్పంచిగా,సింగిల్ విండో సభ్యులుగా,వైస్ ఎంపీపీగా,ఎంపీపీగా అనేక పదవులలో ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలే తన ఏజెండాగా నిస్వార్ధంగా పనిచేశారని తెలిపారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు లక్ష ్యంగా కడవరకు ఎర్రజెండా పార్టీని వదలకుండా తను నమ్మిన సిద్ధాంతం కొరకే పని చేశాడని ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఆనాటి తరం నీతి నిజాయితీతో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించే వారిగా చరిత్రలో నిలిచిపోగా, నేటి తరం నాయకులు మాత్రం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. అందుకే ఎర్రజెండా ద్వారా ప్రజాస్వామ్యం విప్లవం వస్తుందని నమ్మిన వ్యక్తి బిక్షమయ్య అన్నారు. ఈనాటి తరం నాయకులు సుందరి బిక్షమయ్య మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమా దేవి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుర్గి బ్రహ్మం, మాజీ సర్పంచ్ రాచమల్ల రామ స్వామి,మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం,ఎస్.కె వలి, శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి సుందరి వీరరాఘవయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, ఎల్లవుల నారాయణ, జుట్టుకొండ మట్టయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, పెండెం ధనమూర్తి, పాలేలి జంగయ్య, భూతం నాగరాజు, కొత్తకొండ సైదులు, జుట్టుకొండ శ్రీనివాస్, పిడమర్తి సైదులు, పాలిల్లి సూరయ్య, అమరగాని గురవయ్య, భూతం సరిత, ఎల్లావుల పిచ్చమ్మ, బండారు జ్యోతి, లింగయ్య, గూడెపు రాములు, కట్టవారిగూడెం శాఖ కార్యదర్శి గూడెం లక్ష ్మయ్య, మీసాల సైదులు, సుందరిసత్యనారాయణ, విజయలక్షి ్మ, పాల్గొన్నారు.

# బీసీలు సంఘటితం కావాలి: ఎంపీ ఆర్ కృష్ణయ్య

*బీబీనగర్, ప్రభాతవార్త:*

బీసీలు సంఘటితం కావాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే విగ్రహాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 56 శాతం బీసీలు ఉన్నప్పటికీని అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నామని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నామని అన్నారు. బీసీల హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం రాజ్యాంగానికి లోబడి పోరాటం చేసి మన హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాధికారం సాధించడానికి కోసం మనమంతా ఐక్యమత్యంతో పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననాలను పొంది ఉనికిని చాటుకోవాలని తెలిపారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50!! రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొడిపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యదర్శి యాదగిరి, చంద్రుడు, జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి, కార్యదర్శి పి. శ్రీను, డివిజన్ అధ్యక్షుడు ధరణికోట నరేష్, కార్యదర్శి ర్యాకల బాల నరసింహ్మా, గోదాసు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు



*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 21*

ఎంఐఎం అధ్యక్షుడు హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీవక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం నల్లగొండ లో మైనార్టీల సమావేశం కు వస్తున్నందున బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ప్రకటన మేరకు ఓవైసీ నీ అడ్డుకోవడానికి చూస్తున్న సందర్భం లో నార్కట్ పల్లి మండల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిల్లు ఖచ్చితంగా అమలులోకి వస్తుందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెయ్యక పోయిన తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వం అప్పుడు కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నడింపల్లి శ్రవణ్ కుమార్ జిల్లా వీతీది జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ హిందువహిని జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట రాజు బిజెపి మండల నాయకులు నోముల నాగరాజు బొల్లెద్దు రామలింగం కొత్త మహేష్ చేదురుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడు జహంగీర్ జన్మదిన వేడుకలు



*చిట్యాల రూరల్, మే 21, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు షేక్ జహంగీర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నరసింహ గౌడ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి జహంగీర్ కు శాలువాలు కప్పి, కేకు కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, శంబులింగేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మెన్ అరూరి నర్సింహ, నాయకులు గోలి శంకరయ్య, మేడబోయిన సత్తయ్య, గుర్రం జంగయ్య, మేడబోయిన యాదయ్య, ఉంగరాల పటేల్, వట్టిపల్లి మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, చేరుకు నరేష్, ఆరూరి పాండు, చెరుకు శ్రీకాంత్, గోలి నరేష్, గుర్రం ఆంజనేయులు, గోలి అరవింద్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.